18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 07 మార్చి 2025 | పేజీలు 16

### జిల్లా బీసీ గురుకుల పాఠశాలల
# కన్వీనర్ ఉన్నట్లా ? లేనట్లా
## జిల్లా కార్యాలయం ఎక్కడ ఉందో కూడా అర్థం కాని పరిస్థితి
**బీసీ విద్యార్థులు, తల్లితండ్రుల్లో గందరగోళం**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :
మహాత్మజ్యోతిబా పూలే (బీసీ) గురుకుల పాఠశాలల అనంతపురము జిల్లా కన్వీనర్ ఉన్నారా ? లేక కొత్త కన్వీనర్ వచ్చారా ? ఎక్కడ ఉంటారు.. ఎలా సంద్రిం చాలో కూడా తెలియక జిల్లా బీసీ విద్యార్థులు, వారి తల్లితంద్రుల్లో గందరగోళం నెలకొంది. జిల్లా పునర్విభజనకు ముందు ఉమ్మడి అనంతపురము జిల్లా బీసీ గురుకుల పాఠశాలల కన్వీనర్‌గా సంగీత కుమారి అనేక సంవత్సరాలు పని చేశారు. జిల్లాల పునర్విభజన తరువాత కూడా సంగీతకుమారి నార్పల బీసీ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సి పల్‌తో పాటు అనంతపురము జిల్లా కన్వీనర్‌గా విధులు నిర్వహించారు. అయితే వరుసగా 10 సంవత్సరాలకు పైగా ఉమ్మడి అనంతపురము జిల్లా, విజభన అనంతరం కూడా జిల్లాలోనే కన్వీనర్‌గా సంగీతకుమారి పనిచేస్తుందని, ఆమెను బదిలీ చేయాలని ఉన్నతాధికారులకు విద్యార్థి సంఘాలు అనేక మార్లు వినతిపత్రాలు

మిగతా 2లో




# విజి'లెన్స్'కు మసక!

ఆ ప్రభుత్వ శాఖ పేరు చెబితే అవినీతి అక్రమాలు చేసే ప్రభుత్వ ఉద్యోగుల్లో ఒకింత భయమే. ఇది అప్పటి మాట ప్రస్తుతం ట్రెండ్ మారిందంట గురు . ఎంత తప్పు చేసినా ఎంత అవినీతి, అక్రమాలకు పాల్పడిన విజి"లెన్స్ మసక బారిన కారణంగా తప్పు చేసినా దర్జాగా తప్పించుకొని తిరుగుతున్న ఉదంతాలు పలు శాఖల్లో కోకొల్లలే. నిత్యం పలు దినపత్రికల్లో ఫలానా ప్రభుత్వ ఉద్యోగి అవినీతికి పాల్పడ్డాడు, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయ్యాయి అని చక్కగా ఆధారాలతో పాటి వివరిస్తున్నా చర్యలుతీసుకునే దిశగా అడుగులు పడకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అనంతపురం, మేజర్ న్యూస్

- కొరవడిన నిఘా పలు శాఖల్లో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం
- అవినీతి అధికారులపై ఫిర్యాదులు వస్తున్నా చర్యలకు వెనకడుగు
- ఆ శాఖ ఉన్నతాధికారి తీరుపై విమర్శలు

"ప్రభుత్వానికి సంబంధించిన అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగిననా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన ఆయా సంబంధిత అధికారులపై విజిలెన్స్ కొరడా ఝుళిపించాల్సి ఉంది. అయితే ఇక్కడి శాఖలోని కొందరు అధికారుల పరిస్థితి కార్యాలయానికి వచ్చామా తిన్నామా వెళ్లిపోయామా అన్నట్లుగా తయారైందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతిదీ జిల్లా అధికారి ఆదేశాల మేరకే జరగాల్సి ఉందని, తాము ఏమీ చేయలేమని, చిన్నాచితక, బీదాబిక్కు వ్యాపారులపై దాడులు తప్ప ఉన్నవారిపై, భారీ మోసాలు చేసే వారిపై ఏ మాత్రం చర్యలు తీసుకునే పరిస్థితిలో లేమని ఆ శాఖలో కొందరు అధికారులు చెబుతూనే పాలకుల సాకు చూపి పూర్తిగా చేయాల్సిన విధులను అటక ఎక్కించారని తెలిసింది.

**ఆ విజిలెన్స్ విభాగానికి సంబంధించిన మరిన్ని వివరాలను పరిశీలిస్తే..**

ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబం ధించి జెఎన్టియుకు వెళ్లే మార్గమధ్యంలో ఒక కార్యాలయం ఉంది. ఆ కార్యాల యంలో ఒక ఎఎస్పీ, ఒక డిఎస్పి, ముగ్గురు సిఐలు, ఇద్దరు ఎస్ఐలు, ఓ పదిమందికి పైగా స్టాఫ్ ఉంటారు.

మిగతా 3లో



నగరపాలక ప్లానింగ్ అనుమతులు లేకుండా అనధికారకంగా ఏర్పాటైన గదికి వెనుక వైపు తలుపు ఇలా...

ప్రత్యేక కథనం -1

# బ్యాక్ డోర్...
## కేశవా ఏం మాట్లాడుతున్నావ్!!

- 'మేజర్ న్యూస్' కథనాలు అవాస్తవాలా?
- ఆ మీటింగ్, మీ కమిటీ చెల్లదట చూసుకో
- ఆ వైసీపీ గుజిరి మాటలు వింటే అంతే సంగతి
- నీ పదవే చెల్లదు ఇక ప్లానింగ్ అనుమతులు ఎక్కడ?
- ఇది అనంతపురం క్లబ్ కమిటీ మాయలు

అనంతపురం, మేజర్ న్యూస్ : చింత చచ్చినా పులుపు చావలేదు అన్నట్లుగా తయారవుతోంది అనంతపురం క్లబ్ మాజీ కమిటీ పరిస్థితి. ఉన్నది ఉన్నట్లుగా "నేటి దినపత్రిక సూర్య" నిన్నటి రోజున "టచ్ చేసి చూడు," నగరం నడిబొడ్డున సింధూర వైన్స్ బరితెగింపు, అనధికారికంగా అచోటనే పర్మిట్ రూమ్ నిర్మాణ పనులు అంటూ స్పష్టంగా అందరికీ అర్థమయ్యేలా కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి సంబంధించి ఇప్పటికే స్థానిక ప్రజా ప్రతినిధి, జిల్లా కలెక్టర్ సైతం విచారణకు ఆదేశించేలా సమాయత్తమవుతుంటే తగదునమ్మా అన్నట్లు గా వైసిపి నేత గుజిరి మాటలు వింటూ కాలం చెల్లిన కమిటీకి నేనే సెక్రటరీ అంటూ ఇష్టం వచ్చినట్లుగా ఆధారాలతో ప్రచురితమైన సత్య కథనాలను

04




# అవినీతి రాజా!!

అధికారిగా ఒకే చోట ఒకే క్యాడర్లో పాతుకు పోయి అవినీతిలో కర్కోటకుడిగా అవతారం ఎత్తాడట ఓ ప్రభుత్వ శాఖ అధికారి. పేరులో రాజా అని పెట్టుకుని చేసేవన్నీ వక్ర పనులు చేస్తూ, సొంత శాఖ పలువురు ఉద్యోగులను సైతం కాసుల కోసం వేధిస్తూ పలుచోట్ల అక్రమ సొమ్ముతో లెక్కకు మించిన అక్రమ ఆస్తులు సంపాదించాడనీ అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.

## ఆ ప్రభుత్వ విభాగంలో పాతుకు పోయిన జలగావతారం

- పలుచోట్ల లెక్కకు మించిన ఆస్తులు
- సొంత శాఖ ఉద్యోగులను కాసుల కోసం వేధించడంలో సిద్ధహస్తుడు
- న్యాయబద్ధమైన కారుణ్య నియామకాల భర్తీకి రూ,లక్షల్లో డిమాండ్
- సొంత అపార్ట్ మెంట్ నిర్మాణాల్లో ప్రభుత్వానికి రూ,లక్షల్లో టోకరా
- ఆ శాఖ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు పదోన్నతులలో దోపిడి పర్వం

ఏపీ క్రైమ్, మేజర్ న్యూస్ నెట్వర్క్ :

కుటుంబ పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఒక పేద కుటుంబాన్ని సైతం కాసుల కోసం జలగలమారి న్యాయబద్ధంగా భర్తీ చేయాల్సిన కారుణ్య నియామకాల్లో కూడా దోపిడి పర్వం సాగిస్తున్నాడని తెలిసింది. పదేళ్లకు పైగా ఒకే సీట్లో అదే శాఖలో పాతుకుపోయి పై అధికారులకు కూడా ఆయన మాటే వేదంగా మార్చుకున్నాడని తెలిసింది. అనంతనగరంలో ఇటీవల ఆయన సొంతంగా ఏర్పాటు చేసుకున్న ఆ అపార్ట్మెంట్ వల్ల కూడా ప్రభుత్వానికి రూ. లక్షల్లో నష్టం

మిగతా 2లో

### నేటి నుంచి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు
# జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు



తాడిపత్రి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవాలు నేడు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా స్వామివారి దర్శనానికి భారీ సంఖ్యలో

మిగతా 4లో

# ఎంపీడీఓపై ఎంపీటీసీ దురుసు ప్రవర్తన

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎంపీడీఓ






**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం మండల పరిషత్ అధికారి (ఎంపీడీఓ) కొండన్నపై మండలంలోని వడ్రహొన్నూరు ఎంపీటీసీ అరుణ్ కుమార్ దురుసుగా ప్రవర్తించిన సంఘటన గురువారం మండలపరిషత్ కార్యాలయంలో చోటుచేసుకుంది. ఎంపీడీఓ కొండన్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఉదయం 11.30 గంటలకు ఎంపీటీసీ అరుణ్ కుమార్ తన చాంబర్ లోకి వచ్చారు. వడ్రహొన్నూరు సచివాలయంలో కంప్యూటర్లు పని చేయడం లేదని, వాటిని మరమ్మత్తులు చేయించాలని అడిగారు. చేయిస్తాను అని సమాధానం చెప్పాను. నేను ఏమి చెప్పినా పట్టించుకోవడం లేదు. అంటూ వెటకారపు మాటలు మాట్లాడదంతో పాటు నీవు ఇక్కడ ఎలా పనిచేస్తావో చూస్తాను, నీ అంతు చూసేవరకు వదిలేది లేదంటూ ఏకవచనంతో సంభోదిస్తూ, దుర్భాషలాడాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అధికారి అని గుర్తెరిగి మాట్లాడాలని సూచించినా ఆయన మరింత రెచ్చిపోయారని తెలిపారు. అదే సమయంలో నాకు ఫోన్ రావడంతో నేను అతని నుండి దూరంగా వెళ్లబోతే వెంటపడి వచ్చి, చూపుడు వేలు చూపుతూ బెదిరించే ధోరణిలో ఆగ్రహంతో ఊగిపోయారని తెలిపారు. అంతే కాకుండా మీద, మీదకు వస్తూ షర్టు కాలర్ పట్టుకున్నాడని, ఆసమయంలో మా కార్యాలయ సిబ్బందితో పాటు ఈ సంఘటన చూసిన వారు విడిపించారని తెలిపారు. గతనెల ఫిబ్రవరి 4వ తేదీన జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో కూడా నిబంధనలు ఉల్లంఘించి, కోరం ఉన్నా కోరం లేదంటూ నానా గందరగోళం చేశారని ఆరోపించారు. అప్పుడు కూడా నాపై ఎగతాళి మాటలు మాట్లాడి, నా మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించాడని వాపోయారు. అప్పటి నుండి నాతో తరచుగా గొడవపడే విధంగా మాట్లాడుతున్నాడని తెలిపారు. గురువారం రోజున మా సిబ్బంది ఎదుటే అసభ్యపదజాలంతో మాట్లాడడం భరించరానిదన్నారు. ఇలా అయితే విధులు ఎలా నిర్వహించగలమని అయన మనోవేదనకు గురయ్యారు. విధినిర్వహణలో ఉన్న నాపై దాడికి యత్నించిన ఎంపీటీసీ అరుణ్ కుమార్ పై స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎంపీడీఓ పై జరిగిన దాడిని ఖండిస్తూ ఈఓపీఆర్డీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో మండలపరిషత్ కార్యాలయ సిబ్బంది విధులను బహిష్కరించి, కార్యాలయానికి తాళం వేసి, నిరసన తెలియజేశారు. ఎంపీడీఓ పై దురుసుగా ప్రవర్తించిన ఎంపీటీసీ అరుణ్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# అవినీతి రాజా!!

▸▸ మొదటి పేజీ తరువాయి



జరిగిందని తెలిసింది. ఇది ఒకట్టే కాదు మొత్తం రాయలసీమ వ్యాప్తంగా ఆ ప్రభుత్వ శాఖలోని ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులు, కారుణ్య నియామకాల భర్తీ, అప్పుడప్పుడు మ్యూచువల్ (ట్రాన్స్ఫర్) ఇలా ఒక్కటేంటి ప్రతిదీ తనదైన రీతిలో చేతివాటం ప్రదర్శిస్తూ ఆ పవిత్రమైన మొత్తం శాఖనే ఈ అవినీతి రాజా అపకీర్తిని తెచ్చిపెడుతున్నాడని తెలిసింది. అసలు ఎవరు ఈ అవినీతి రాజా, ఆయన ఎక్కడెక్కడ ఎన్నెన్ని ఆస్తులు సంపాదించాడు, ఎవరెవరు బాధితులు ఇతని వల్ల బాధించబడ్డారు. ప్రభుత్వానికి రూ,లక్షల్లో చెల్లించాల్సిన పన్నుకు పంగనామం పెట్టి ఆయన ఏర్పాటు చేసుకున్న ఆ సొంత అపార్ట్మెంట్ అనంతనగరంలో ఎక్కడ ఉంది. ఈ అధికారి చేస్తున్న మొత్తం అవినీతి వ్యవహారాలు మేజర్ న్యూస్ స్పష్టంగా పాఠకులకు అర్థమయ్యేలా ఆధారాలతో మరో కథనంలో తెలియజేసే ప్రయత్నం చేస్తుందని ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.

# సమన్వయంతో పనిచేద్దాం : గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తల సమన్వయంతో కలిసి పనిచేద్దాం అని పామిడి గుత్తి ఇంచార్జ్ యువ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. గురువారం మండలంలో తొండపాడు గ్రామంలో ఆసుపత్రికి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ శీనా సోదరుడు కూతురు వివాహం. జక్కలచేరువు గ్రామంలో ని వివాహ వేడుకల్లో గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ యువ నాయకులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం తొండపాడు బొలికొండ రంగనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎండకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎమ్మెల్యే సహకారంతో తాగునీటి సమస్యలు పరిష్కారించేదుకు చర్యలు తీసుకుంటున్నాట్లు తెలిపారు. మండలంలో ఏ సమస్యలున్నా తమదృష్టికి తీసుకరావాలన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు గుమ్మనూరు కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటుందని అయన తేలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్ధివలి, యంపిటిసి నారాయణ స్వామి, నాయకులు చికెన్ శీనా, గోవిందు, ప్రతాప్, రమేష్, తిమ్మప్ప, మద్దిలేటి, చిన్నరెడ్డి యాదవ్ తదితర టిడిపి నాయకులు,పాల్గొన్నారు.

## జిల్లా బీసీ గురుకుల పాఠశాలల

# కన్వీనర్ ఉన్నట్లా ? లేనట్లా

▸▸ మొదటి పేజీ తరువాయి

అందచేశారు. ఈ క్రమంలోనే దాదాపు నాలుగైదు నెలల క్రితమే జిల్లా బీసీ గురుకుల పాఠశాలలకు అనంతపురము జిల్లా కన్వీనర్‌ను రాష్ట్ర ఉన్నతాధికారులు మార్పు చేసినట్లు సమాచారం. అయితే జిల్లా నూతన కన్వీనర్ ఎప్పుడు బాధ్యత స్వీకరించారు.... జిల్లా కన్వీనర్ పేరు, ఎక్కడ ఉంటారనే కనీస సమాచారం కూడా జిల్లాలో బీసీ విద్యార్థులు, వారి తల్లితండ్రులకు తెలియజేలా ప్రకటన ఇవ్వకపోవడం గమనార్హం.

### జిల్లా కన్వీనర్ కార్యాలయం ఎక్కడ ఉందో ?

జిల్లా కన్వీనర్ ఎక్కడ ఉంటే... అక్కడే జిల్లా కార్యాలయ ఉద్యోగులు, స్టాఫ్ పని చేయాలి. అయితే ఇంత వరకు బీసీ గురుకుల పాఠశాలల అనంతపురము జిల్లా కన్వీనర్ ఉన్న నార్పల పాఠశాలలోనే కార్యాలయ సూపరింటిండెంట్, ఉద్యోగులు, స్టాఫ్ పనిచేస్తుండేవారు. నూతన కన్వీనర్ మార్పు తరువాత జిల్లా కార్యాలయ ఉద్యోగులు, స్టాఫ్ ఎక్కడ పనిచేస్తున్నారు, జిల్లా కన్వీనర్ కార్యాలయ మార్పు చేశారా ? లేదా నార్పలలో కొనసాగిస్తున్నారా కూడా జిల్లా బీసీ విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు తెలియని పరిస్థితి. విద్యార్థుల అడ్మిషన్ల పరీక్షలకు సంబంధించి లాంటి ఏదైనా సమాచారం కోసం జిల్లా బీసీ గురుకుల పాఠశాలల కన్వీనర్‌కు ఫోన్ చేస్తామంటే కనీసం ఫోన్ నెం. కూడా తెలియక బీసీ విద్యార్థులు, వారి తల్లితండ్రులకు దిక్కుతోచడం లేదు. కొందరు ఎలాగోలాగా జిల్లా కన్వీనర్ ఫోన్ నెంబరు తెలుసుకుని ఫోన్ చేస్తున్నా... జిల్లా కన్వీనర్ స్పందించడం లేదని.. ఇక సమాచారం కోసం..ఎవరిని సంప్రదించాలని బీసీ విద్యార్థుల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ,ఎస్టీ గురుకుల పాఠశాలల కన్వీనర్ కార్యాలయాలు జిల్లా కేంద్రంలోనే ఉండటంతో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు, తల్లితండ్రులు నేరుగా అక్కడికి వెళ్లి అధికారులతో మాట్లాడి ఏదైనా సమస్య ఉంటే నివృత్తి చేసుకుంటున్నారు. కాని బీసీ గురుకుల పాఠశాలల సంబంధించి జిల్లా కన్వీనర్‌గా ఏదైనా ఒక పాఠశాల ప్రిన్సిపల్స్‌కే బాధ్యతలు అప్పగించడం, ఆ బీసీ గురుకుల పాఠశాలలు ఎక్కడో మండల కేంద్రాల్లో ఉండటంతో బీసీ విద్యార్థులు, తల్లితండ్రులు అంత దూరం వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రంలోనే బీసీ గురుకుల పాఠశాలల కన్వీనర్ కార్యాలయం ఏర్పాటు చేస్తే ఉమ్మడి జిల్లా అన్ని మండలాల కేంద్రాలకు సమాన దూరం ఉండటంతో పాటు విద్యార్థులు,వారి తల్లితండ్రులు వ్యయ ప్రయాసలు తప్పుతాయి. రాష్ట్ర ప్రభుత్వం, బీసీ గురుకుల పాఠశాలల రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి జిల్లా కేంద్రంలోనే బీసీ గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని జిల్లాలోని బీసీ విద్యార్థులు,వారి తల్లితండ్రులు, బీసీ విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

# ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు సస్పెన్షన్

## ఒక క్షేత్ర సహాయకునికి షోకాజ్ నోటీసు

### డ్వామా పిడి సలీం బాషా

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడిన ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్ లను సస్పెండ్ చేయడంతో పాటు మరొక క్షేత్ర సహాయకుడికి షోకాజ్ నోటీస్ ఇచ్చినట్లు డ్వామా పిడి సలీం భాష తెలిపారు. రాప్తాడు మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ బ్రహ్మయ్య, ఆత్మకూరు మండలం రంగంపేట ఫీల్డ్ అసిస్టెంట్ ని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఆత్మకూరు మండలం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సురేష్ నాయుడికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

## పులకుర్తి రైల్వేగేట్‌ను విచారించిన తహసిల్దార్ మునివేలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని పులకుర్తి గ్రామానికి సమీపంలో ఉన్న రైల్వే గేట్ నెంబర్ 21 ని మూసి వేయించి, గేట్ నెంబర్ 22 ద్వారా వెళుటకు గ్రామస్తుల సమక్షంలో తాసిల్దార్ ముని వేలు గురువారం విచారణ చేపట్టడం జరిగింది. ఈ విషయమై ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు. ఇప్పటినుంచి గేట్ నెంబర్ 22 ద్వారా గ్రామస్తులు వెళ్ళుటకు విచారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోనప్ప గ్రామస్తులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నూతన దుస్తులు పంపిణీ..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్. డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు మా అన్నయ్య ప్రవాస భారతీయులు వారి కుమారుడు సుజయ్ పుట్టినరోజు సందర్భంగా ఆదర్శనగర్ లోని డి.ఎన్.టీ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఉన్న 70 మంది విద్యార్థులకు గురువారం నూతన దుస్తులను, అలాగే విద్యార్థులకు ఉపయోగపడే 15 రకాల వస్తువులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సేవాగుణం అలవరుచుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే విద్యతో పాటు నైతిక విలువలతో కూడా జీవితాన్ని గడపాలన్నారు. ప్రతి విద్యార్థి బాధ్యతగా ప్రజా, దేశ సేవకులుగా మారాలన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ అవసరంలో ఉన్న విద్యార్థులకు సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డి ఎన్ టి హెచ్ డబ్ల్యు ఓ రవీంద్రనాథ్ రాగూర్ వసతి గృహం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్ షిప్‌కు విద్యార్థిని ఎంపిక



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోనంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని టి మన్విత ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు సూర్యనారాయణ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఎనిమిదవ తరగతి చదువుతున్న మాన్విత 2024-25 సంవత్సరంకు ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపిక అయిందని ఈ పరీక్షల అర్హత సాధించిన విద్యార్థులకు నాలుగు సంవత్సరాలు పాటు సంవత్సరం రూ.12000లు చొప్పున స్కాలర్షిప్ అందిస్తారని, మన మండలంలో వివిధ పాఠశాల నుండి 9మంది విద్యార్థులు ఎంపిక కాబడ్డారన్నారని, అలాగే ప్రతి సంవత్సరం విజ్ఞాన శాస్త్ర, గణిత విభాగాల్లో అత్యుత్తమ ప్రయోగాలు చేసిన విద్యార్థులకు ఇన్స్పైర్ అవార్డులు ప్రకటించారు. అందులో భాగంగా మన మండలంలోని కోనంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మూడు అవార్డులు వచ్చాయని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. అవార్డులు, స్కాలర్షిప్ వచ్చిన విద్యార్థులకు, ఉపాధ్యాయులు సుధా మాధవి, మాధవి కుమారి, లతారాణి, ఉమాదేవి శ్రీరాములు, మల్లికార్జున బాబు అభినందనలు తెలిపారు.

## శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో సరస్వతి పూజ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ శ్రీనివాస విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం సరస్వతి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయరాలు సుమ ఆధ్వర్యంలో పురోహితులు చేత పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. 2024-25 సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు వారు చదువుకొన్న విజ్ఞానాన్ని చదువుల తల్లి అయిన సరస్వతి అనుగ్రహంతో పరీక్షలు బాగా వ్రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని సరస్వతి పూజ కార్యక్రమాన్ని పురోహితుల చేత నిర్వహించబడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా మూడు సంవత్సరాలు నిండిన బాల బాలికలకు వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పాఠశాల లందు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## బాల్యవివాహాలను ఆపి, శిశు మరణాలను అరికట్టాలి

కనేకల్లు, మేజర్ న్యూస్ : బాలికలకు బాల్యంలోనే వివాహాలు చేయకుండా యుక్త వయసు వచ్చేంతవరకు ఆగి వివాహాలు చేయాలని బాల్యవివాహాలను ఆపడం ద్వారా శిశు మరణాలను అరికట్టవచ్చునని కనేకల్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అన్నారు. కనేకల్లు ఐసిడియస్ పరిధిలోనీ శిశు అభివృద్ధి పథక అధికారిణి వారి ఆధ్వర్యములో గురువారం మహిళా దినోత్సవము సందర్భముగా ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలచే కణేకల్ మండల కేంద్రంలోని శ్రీ చిక్కణ్ణేశ్వర స్వామి దేవాలయము దగ్గరనుండి శిశు అభివృద్ధి పథక అధికారిణి కార్యాలయము వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా మానవహారం గా ఏర్పడి మహిళ రక్షణకై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ మహిళలకు బాలికలకు సమానత్వం, సమాన హక్కులు, సాధికారత పై నినాదం, బాల్య వివాహాలు జరగకుండా ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకోవాలి, సమాజంలో మహిళలు ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలి మా బాలికలకు యుక్త వయసు వచ్చేంతవరకు వివాహాలు చేయరాదని, వారి ఎదుగుదలే లక్ష్యంగా యుక్త వయసు వచ్చిన తర్వాత వివాహాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ సూపెర్వైజర్లు రమాదేవి, శాంతకుమారి, గీత ,హెల్త్ సూపెర్వైజర్లు వెలుగు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## స్మశాన వాటికలో వాణిజ్యపరమైన నిర్మాణాలు వద్దు

### తహసీల్దార్ కు విన్నవించిన ప్రజలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: శ్మశాన వాటిక స్థలం కేవలం శ్మశానానికి మాత్రమే ఉపయోగించాలని, ఆ స్థలంలో వాణిజ్య పరమైన కాంప్లెక్ నిర్మాణాలు చేయరాదని శాంతినగర్‌లో ఉన్న హిందూ రుద్రభూమి ఏరియాలో ఉన్న ప్రజలు తహసీల్దార్ నాగరాజుకు గురువారం విన్నవించారు. రుద్రభూమి కమిటీ పేరుతో కమిటీ చేర్మెన్ చుంచుల నాగప్ప తో పాటు మరికొంతమంది ప్రయత్నాలు చేస్తున్నారని సీపీఎం నాగరాజు, డిష్ కిష్ట, ఏ. కృష్ణ, శివానంద, ఎం, రాజశేఖర్, ఎస్ శివయ్య, శంకర్, శ్రీనివాసులు, రవి, ఉమాపతి, వెంకటేశులు తదితరులు ఆరోపించారు. అలాగే శ్మశాన వాటిక కార్యక్రమాలకు రూ.4 వేలు వసూలు చేస్తూ, కేవలం రూ.200 లకే రశీదు ఇస్తున్నారని విమర్శించారు. శ్మశాన వాటికలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుండా, సంవత్సరం క్రితం పడిపోయిన ప్రహరీ గోడను పునర్నిర్మించి, శ్మశాన వాటికలో మౌళిక వసతులు కల్పించే ఏర్పాట్లు చేయించాలని వారు తహసీల్దార్ నాగరాజును కోరారు.

## నేడే సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన స్థానిక సన్రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం నుండి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభమవు తాయని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ మారెన్న తెలిపారు. శనివారం సైన్స్ కిడ్స్ ఎంపోరియం అవార్డుల ప్రధానోత్సవం, సాంస్కృతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. తరగతి గదిలో మొలకెత్తిన ఓ చిన్ని అంశమే ప్రపంచ గమనాన్ని శాస్త్రం దిశగా చేస్తుందనడంలో అతిశయేక్తి లేదు. దేశ ప్రగతి ఆర్థిక అభివృద్ధి ఆహారం ఆరోగ్యం అవసరాలకు నూతన ఆవిష్కరణలకు అద్దం పట్టేది వైజ్ఞానిక రంగం మని ఆయన పేర్కొన్నారు. పిల్లలు చిన్ననాటి నుండి వైద్య వైజ్ఞానిక నైపుణ్యాన్ని పెంపొందించి వారి ఆలోచనలను పదును చేయాలనే లక్ష్యంతో సన్ రైజర్స్ స్కూల్ యాజమాన్యం సైన్స్ కిడ్స్ ఎంపోరియం 2025లో ఏర్పాటు చేశామన్నారు. తల్లిదండ్రులు మేధావులు ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు విద్యార్థులు మా చిన్నారులు తయారు చేసిన నమూనా ప్రదర్శనలను తిలకించి తగు సలహాలతో మమ్మల్ని మా విద్యార్థులను ప్రోత్సహించగలరని పాఠశాల కరస్పాండెంట్ మారెన్న కోరారు.

## మట్కా నిర్వాహకులు అరెస్టు

తాడిపత్రి మేజర్ న్యూస్: మట్కా నిర్వహకుల ను గురువారం అరెస్టు చేసినట్లు తాడిపత్రి టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో బహిరంగంగా మట్కా మట్కా నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 30వేలు రూపాయల నగదు, స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ సాయి ప్రసాద్ తెలిపారు.



## సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన

### రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రంలోని సిసి రోడ్ల నిర్మాణ పనులను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు గురువారం అట్టాసంగా నిర్మాణ పనుల ప్రారంభించారు. ఆర్ఎంపి వైద్యుడు మాబు ఇంటి దగ్గర నుంచి సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 13.50 లక్షలతో నిర్మిస్తున్నట్లు సచివాలయ ఇంజనీర్ చంద్ర యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీరాములు, బీరుగూడ తిప్పేస్వామి, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ తొలి వార్షికోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అరవ పాల్ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలో వైద్య ఉద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి షఫీ తెలిపారు. గురువారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ పావని సమక్షంలో అసోసియేషన్ తొలి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి షఫీ సిబ్బందితో కలిసి కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ వైద్య ఆరోగ్యశాఖలో గత ఏడాది 2024 మార్చి 6వ తేదీ ప్రభుత్వం గుర్తింపు పొందిన అసోసియేషన్ గా ఆవిర్భవించినట్లు గుర్తు చేశారు. అసోసియేషన్ ఏర్పాటు చేసి ఏడాది పూర్తి చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని తొలి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఉరవకొండ తాలూకా అసోసియేట్ ప్రెసిడెంట్ వి నాగ రంగయ్య, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శేఖర్, గౌస్ పీరా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీఆర్ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### - జిల్లా కన్వీనర్ జి.ఎ విజయలత

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లాలోని మూ డు ఏపీ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జి.ఎ విజయలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుత్తి బాలికల గురుకుల పాఠశాల, నూతిమడుగు గురుకుల పాఠశాల, గార్లదిన్నె మైనారిటి బాలుర గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి ప్రవేశాలకు ఈనెల 31 తేదీ లోపు హెచ్‌టిటిపీఎస్://ఏపీఆర్ఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఒక్కొ పాఠశాలలో ఐదవ తరగతిలో 80 సీట్లు ఖాళీ సీట్లు 6,7,8 తరగతుల్లో కూడా మిగిలిపోయిన ఖాళీ సీట్ల కోసం ధరఖాస్తు చేసుకోవాలని కన్వీనర్ విజయలత సూచించారు. విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంలోనే బోధన ఉం టుందన్నారు. సత్యసాయి జిల్లాకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు అనం తపురము జిల్లాలోని మూడు గురుకుల పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవ డానికి అర్హులన్నారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 25న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ విజయలత తెలియజేశారు.

## ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు శిరస్త్రాణం ధరించాలి

### పలు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

### ప్రధాన ప్రాంతాలలో ప్రజలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సూచన



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు శిరస్రానం, (ఎలిమెంట్) ధరించాలని దీంతో ప్రాణాపాయం నుంచి బయటపడచ్చని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అతివేగంతో ద్విచక్ర వాహనాన్ని వెళున్నప్పుడు, హెల్మెట్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. మండలంలో పలు గ్రామాలలో పలు ప్రాంతాలలో ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ తమ పరిధిలో ఉండే ప్రధాన వీధుల్లో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో అగాంతకులు, మోసపూరితమైన వ్యక్తులు, త్వరలో పట్టుకోవచ్చని దీని ద్వారా అపరిచిత వ్యక్తుల పని సులభంగా పట్టుకోవచ్చు అన్నారు. అంతేకాకుండా మండలంలో తిరిగే వాహనదారులు అతివేగంతో ప్రయాణించకూడదని దీంతో వారి కుటుంబ సభ్యులు కోల్పోతున్నారంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రాణం ఒక ఇంటి విలువ తెలిసిన వాహనదారుడు ప్రతి ఒక్కరు ఎలిమెంట్ ధరించాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. హెల్మెట్, లైసెన్సు ఇన్సూరెన్స్, లేని వారిపై అపరాధ రుసుము వసూలు చేస్తామని హెచ్చరించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని పేర్కొన్నారు.

## విజి'లెన్స్'కు మసక!

▸▸ మొదటి పేజీ తరువాయి

వీరంతా చేయాల్సిన విధులు ఏంటంటే ఎక్కడైనా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయితే వాటిని రికవరీ చేయడంతో పాటు ఆ సంబంధిత అధికారిపై చర్యలు తీసుకునేలా ఉండాలి. అయితే అక్కడక్కడ చిరు దుకాణాలపై దాడులు చేస్తున్నది మాత్రమే చూపుతున్నారు, ఇంత అంత పెనాల్టీ వేస్తున్నామని చెబుతున్నారే కానీ వీరు తీసుకుంటున్న చర్యల కారణంగా ప్రభుత్వానికి వస్తున్న ఆదాయాన్ని మాత్రం స్పష్టంగా ఏడాదికింతా అని మీడియాకు తెలియజే యడంలో మాత్రం మీనామేషాలు లెక్కబెడుతున్నారని తెలిసింది. ప్రస్తుతం విజిలెన్స్ కు మసక బారిన కారణంగా అవినీతి ఉద్యోగులకు భయం లేకుండా పోయిందన్న బహిరంగ ఆరోపణ వినిపిస్తున్నాయి. మరో కథనంలో విజిలెన్స్ లోగోట్టు, ఆయా ప్రభుత్వ శాఖలపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు అంత ప్రేమో, ఆ శాఖలోని ఆ ఉద్యోగుల ఆస్తులు ఎంత అన్నది స్పష్టంగా 'మేజర్ న్యూస్' వివరించే ప్రయత్నం చేస్తుంది.

## సమాజ ప్రగతిలో ప్రధాన పాత్ర మహిళలదే

### పుస్తక ఆవిష్కరణలో మహిళల పిలుపు



కుందుర్పి, మేజర్ న్యూస్ : మహిళలదే కీలకపాత్ర అని పుస్తక ఆవిష్కరణలో మహిళలు పేర్కొన్నారు. సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నాడు పుస్తక మిత్ర (ఎన్ఆర్ఐవిఏ) ప్రచురించిన భారతీయ ధీరవనితలు- స్ఫూర్తి కాంతులు షీరోస్ పుస్తకావిష్కరణ కార్యక్రమం మండల కేంద్రలో శ్రీరాధాస్వామి విద్యాలయ ప్రాంగణంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కుందుర్పి కేజీబీవీ ఎస్ఓ నిర్మల, రుషి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరుణ, రాధాస్వామి విద్యాలయం, ప్రథమ ఉపాధ్యాయులు సుశీలరాజు ముఖ్య అతిథులుగా హాజరై "షీరోష్" పుస్తకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర పోరాటం నుండి నేటి వరకు జరిగిన అన్ని పోరాటాలలో, వ్యవసాయం నుండి అంతరిక్షం దాకా అన్ని రంగాల్లో మహిళల పాత్ర ప్రధానమైనదని, నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుంటూ విజయకేతనం ఎగురవేస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ముఖ్యులు టి.రాజు, రఘువీరా, శ్రీకాంత్, చరణ్ మాట్లాడుతూ మార్చి 8 శనివారం అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా విలువలబడులు, పుస్తకమిత్ర (ఎన్ఆర్ఐవిఏ) సంయుక్త నిర్వహణలో షీరోస్ పుస్తకంలోని భారతీయ ధీరవనితల జీవితాలే ఇతివృత్తాలుగా ఏకపాత్రాభినయ పోటీలను నిర్వహిస్తున్నామని, విద్యార్థినులందరూ ఈ పోటీలలో పాల్గొనాలని, పోటీలలో పాల్గొనడానికి ఆసక్తిగా ఉన్న విద్యార్థినులు 8309766881, 83280 63844 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధాస్వామి విద్యాలయం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అసెంబ్లీలో తొలిసారి వాణి వినిపించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**డంపింగ్ యార్డ్ కోసం స్థలం కేటాయించాలని విజ్ఞప్తి**

**నగర వాసులకు సమస్య నుంచి విముక్తి కల్పించాలన్న ఎమ్మెల్యే**

**అక్టోబర్ 2లోపు డంపింగ్ యార్డ్ క్లియర్ చేస్తున్నందుకు కృతజ్ఞతలు**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అసెంబ్లీలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తొలిసారి ప్రజా వాణిని వినిపించారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో నగరానికి పెద్ద సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ గురించి ప్రస్తావించారు. ఈ సమావేశాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తొలిసారే ప్రజల ఇబ్బందులను సభ దృష్టికి తీసుకెళ్లారు. నగరంలో 4లక్షల 90వేల జనాభా ఉందని.. ప్రతి ఏటా 2.5శాతం జనాభా పెరుగుతోందన్నారు. 50డివిజన్లు, 4పంచాయతీలు ఉన్నాయన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ 20ఏళ్ల క్రితం నగర శివారులో ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం నగరం విస్తరించడం వలన డింపింగ్ పూర్తిగా కాలనీల్లో కలిసిపోయిందన్నారు. దీని వలన చుట్టు ప్రక్కల కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉండటం వలన ప్రమాదాలు కూడా జరుగుతున్నా యన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి కూడా తీసుకెళ్లామని.. వచ్చే అక్టోబర్ 2 నాటికి డింపింగ్ యార్డును క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఈ డంపింగ్ యార్డును నగరానికి దూరంగా తరలించేందుకు నగరానికి సమీపంలో స్థలం కేటాయించాలన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి దీనిపై స్పందించి.. 50ఎకరాలు స్థలం కేచాయించి డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

**నేటి నుంచి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు**

# జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

▸▸ మొదటి పేజీ తరువాయి



భక్తులు హాజరవుతారని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్లు ఈవో దుర్గాప్రసాద్ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 10 రోజుల పాటు ప్రతిరోజు ఒక అవతారంతో స్వామి వారు దర్శనమిస్తారు.

**ఆలయ పురాణ ప్రత్యేకత :** ఒకే పీఠంపై శివకేశవులను జనమేజయుడు ప్రతిష్టించారని చరిత్ర చెబుతోంది. ఇక్కడ చెన్న కేశవుడి కుడి అభయ హస్తం కింద లింగం ఆకా రంలో కొలువై ఉన్నాడు. విష్ణు రూపంలో ఉన్న చెన్నకేశవుడి కుడి చేతిలో శంఖువు, ఎడము చేతిలో చక్రం ఉంది. చెన్నకేశవస్వామి ఆలయంలో అంజనే యస్వామి విగ్రహాన్ని ఉత్తరాభిముఖంగా ప్రతి ష్టించారు. రావణాసురుడు సీతను అపహరిం చిన తర్వాత సీతమ్మ తల్లి జాడను కనుగొన్న ఆంజనేయుడు ఆ సమాచారంను రాముడికి అందివ్వాలని వెతుక్కుంటూ ఉత్తర దిక్కుకు పోయే సమయంలో ఈ ఆలయంలో అంజనే యుడి విగ్రహాన్ని ప్రతిష్టించినట్లు ఆలయ అర్చకులు అంటున్నారు. గర్భ గుడిలోని శివ, కేశవుల సన్నిధిలో నిత్యం వెలిగే జ్యోతిని గర్భగుడి బయట ప్రతిష్టించిన గరుత్మ గరుత్మండుడు ద్వారం మూసి వేసినా ప్రధాన ఆలయ తలు పుల రంధ్రం ద్వారా భక్తులు దర్శనం అను వుగా ఉంటుంది. చోళుల కాలంలో తిరుమలాంబ ఆలయ గోపు రాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. శ్రీకృష్ణ దేవరాయలు హంపి నుంచి తిరుమలకు వెళ్లే సందర్భంలో ఇక్కడే ఉంటూ ఘనంగా బ్రహ్మోత్సవాలను వేడుకాపురంగా నిర్వహించే వారని, దేవాలయానికి ఎదురుగా కుంటలో తెప్పోత్సవంను నిర్వహించేవారని తెలుస్తోంది. అని ఆలయ పురాణ చరిత్రను అర్చకులు వివరిస్తున్నారు.

**వేడుకాపురం యాడికిగా**

బ్రహ్మోత్సవాలు తిలకించడానికి మండల వ్యాప్తంగా చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చి బ్రహ్మోత్సవాలను ఒక వేడుకగా జరుగుతుండడంతో ఆ గ్రామాన్ని వేడుకాపురం పిలిచేవారు. రాను రాను నాటి వేడుకాపురం నేడు యాడికి గా మారింది.

# రక్తమోడుతున్న రహదారులు..

**అడ్డుకట్ట వేయలేని అధికార యంత్రాంగం**

**ఇటీవల కాలంలో పెరిగిన రోడ్డు ప్రమాదాలు**

**క్షతగాత్రులు అధికమే**











అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా రహదారుల రక్తపు దాహానికి రోడ్డు ప్రమాదాల కారణంగా సామాన్య ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. గడిచిన కొద్ది నెలల నుంచి ప్రతి వారం ఒక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్న వారి సంఖ్య రోజుకు పెరుగుతుంది. వీటిని అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యల గురించి ఎప్పటికప్పుడు అవగాహనలు కల్పించడంలో పూర్తి అలసత్వం వహిస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు వెళ్ళు వెతుకుతున్నాయి. ఇటీవల చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదాలకు సంబంధించి పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగిన ప్రజలలో అవగాహన కల్పించడంలో అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. దీని కారణంగా ప్రతిరోజు యాక్సిడెంట్ బారినపడి సగటున ఒకరు మృత్యువాత పడుతున్నారు.

- ఆదివారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదం కారణంగా ఒకే కుటుంబానికి చెందిన మూడు నెలల చిన్నారి తో సహా మహిళలు మృత్యువాత పడ్డారు.
- కల్లూరు సమీపంలో కనీసం డ్రైవింగ్ పై అవగాహన లేని యువకుడు బొలెరో వాహనాన్ని నడిపి అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో 15 మంది కూలీలు గాయపడ్డారు. బొలెరో వాహనంలో తొలుత 8 మంది మాత్రమే ఉన్నారని చెప్పిన వారు ఏకంగా క్షతగాత్రులుగా 15 మంది కంటే అధికంగా అందులో ప్రయాణించి తీవ్ర గాయాల పాలయ్యారు.
- గార్లదిన్నె సమీపంలో ఆటో ను ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో మొత్తం 8 మంది మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.
- నాయన పల్లి క్రాస్ వద్ద జరిగిన కారు ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న 6 మంది అక్కడికక్కడే మృతి చెందారు.
- నగర శివారులోని ఫంగల్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు.
- ఇలాంటి సంఘటనలు అనంతపురం పరిసర ప్రాంతాలతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ప్రతి రోజు చోటు చేసుకుంటున్నాయి.

**అడ్డుకట్ట వేయలేరా..**

మండల కేంద్రాలు పట్టణ కేంద్రాలలో పెద్ద ఎత్తున పోలీసులు ద్విచక్ర వాహనదారుల తనిఖీలు చేపట్టి ఎప్పటికప్పుడు ప్రమాదాల నివారణకు కట్టడి చేసే పనిలో పడ్డారు. కానీ జాతీయ రహదారి వద్ద పెద్ద ఎత్తున రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో వాటిని కట్టడి చేసేందుకు అధికార యంత్రాంగం ఎందుకు అలసత్వం వహిస్తుంది అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇందులో భాగంగా నే ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు తమ పరిధిలోకి రాదని తమ పరిధిలోకి రాదంటూ ఎవరికి వారు చేతులు దులుపుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ఎలాంటి అనుమతులు ఎలాంటి లైసెన్స్ లేకుండా యథేచ్ఛగా విద్యార్థులు ద్విచక్ర వాహనాలను ఆటోలను సైతం నడుపుతున్నారు.

ప్రాంతాలలో వెళ్లే కూలీల ఆటోలు పదుల సంఖ్యలో నిండి వెళుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో ఇబ్బడి ముబ్బడిగా దాడులు నిర్వహించి వాటిని నివారించేందుకు రెండు రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి చేతులు దులుపుకుంటున్న అధికార యంత్రాంగం వీటిపై దృష్టి సారించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల తీవ్రత రోజుకు రోజుకు పెరిగిపోతోంది. వాటిని కట్టడి చేయాల్సిన రవాణా శాఖ అధికారులు ఎలాంటి దాడులు నిర్వహించకుండా వ్యవహారం మొత్తము గాలికి వదిలేసారని దీంతో అత్యంత దౌర్భాగ్యంగా నగరంలో ట్రాఫిక్ సమస్యతో పాటుగా అనేక ఇబ్బందులు పడుతున్నారు.

కనీసం ఎలాంటి అవగాహన లేని విద్యార్థులు రోడ్లపై ద్విచక్ర వాహనాలతో దూసుకెళ్తున్న సంఘటనలు, ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగంలో పరిశీలిస్తే రోజుకు సగటున 10 నుంచి 20 సంఘటనలు కేవలం రోడ్డు ప్రమాదాలకు సంబంధించినవి చోటు చేసుకుంటున్నా అనడం వాస్తవం. వీటిపై కఠిన నిర్ణయాలు కఠిన చర్యలు తీసుకోవడం తప్ప వాటిని కట్టడి చేయడంలో అధికార యంత్రాంగం ఎన్ని అష్ట కష్టాలు పడిన వాటిని నివారించే మార్గమే కనిపించడం లేదంటూ బహిరంగంగా చెప్పుకుంటున్న వైనం ప్రస్తుతం దర్శనమిస్తోంది.

రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి ఎప్పటికప్పుడు పకడ్బందీగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నారు. ప్రమాదాల నేపథ్యంలో యువత ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేయడం విద్యార్థులు భారీ వాహనాలతో నగరంలో తిరగడం వంటి అనేక సంఘటనలతో పెద్ద ఎత్తున ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం తగిన చొరవతో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బ్యాక్ డోర్...












మీడియా సమావేశంలో క్లబ్ మాజీ కమిటీ సభ్యులు

▸▸ మొదటి పేజీ తరువాయి

అసత్య కథనాలుగా వల్లే వేస్తే "మేజర్ న్యూస్" చూస్తూ ఉండదని మరోసారి కేశవా నీకు గుర్తు చేస్తున్నాం ఇదిగో మరోసారి ఆధారాలతో అనంతపురం క్లబ్ లో జరుగుతున్న ఇంటిగుట్టు ను ఇలా రట్టు చేస్తున్నాము చిత్తగించండి అమాంతం. పొంతనలేని మాటలు గతంలో క్లబ్ సభ్యుడు లీజుకు తీసుకున్న గదిని అని అన్నారు. అసలు ఆ సభ్యుడు ఎప్పుడూ లీజుకు తీసుకున్నాడు. అప్పుడు అద్దె ఎంత ఇప్పుడు వసూలు చేస్తున్న అద్దె ఎంత. ఆ ప్రధాన రోడ్డులోని పరిసర ప్రాంతాల్లో 10 ఇంటు పది చిన్నపాటి గదికే 30,000 అద్దె చెల్లిస్తున్నారు. అలాంటిది ఏకంగా వైన్ షాప్ ఏర్పాటుకు మీకు చెల్లిస్తున్నారు అని చెబుతోంది ఇప్పుడు పెంచిన 17,500 – 3000అప్పుడు చెల్లిస్తున్న మొత్తం వెరసి రూ. 20,500. ఇది ఏ లెక్కనా.. ఇందులో మీ స్వార్థం లేదా ఆ అనధికారికంగా ఏర్పాటు చేసిన గదికి ఏ ఉద్దేశంతో బ్యాక్ డోర్ పర్మిషన్ ఇచ్చారో అంతు పట్టక మీ సభ్యులే నోళ్లు వెళ్లబెట్టి చూస్తున్నారు మొదట జనరల్ బాడీ మీటింగ్ అందరితో ఏర్పాటు చేసుకొని మీరు చెబుతున్నా ఆ మంచి పనులు తెలియజేయాలని "మేజర్ న్యూస్" మీకు తెలియజేస్తుంది.

**పదవే చెల్లదు ప్లానింగ్ అనుమతులు ఎక్కడ?**

మేజర్ న్యూస్ కు అందిన అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు ఆగస్టు 15 2024 కే మీ పదవీకాలం పూర్తి అయిందని తెలిసింది. అలాంటిది మీరు ఓ 10 మందిని జతచేసుకుని మీలో మీరే జనరల్ బాడీ మీటింగ్ పెట్టుకుని, మళ్లీ మీలో మీరే ఒక కమిటీ అడ్డంగా ఏర్పాటు చేసుకుని కొనసాగుతున్నారు ఇది వాస్తవం కాదా? ఇదే విషయంపై పలువురు సభ్యులు జిల్లా కలెక్టర్ కు నేరుగా ఫిర్యాదు చేయలేదా, ఆ ఫిర్యాదు పర్యవస్తానమే తహసిల్దార్ విచారణకు వేసింది నిజం కాదా. ఇదంతా కాసేపు పక్కన పెడితే అనంతపురం క్లబ్ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా జీవనోపాధి కోసం ఇవ్వాల్సిన షాపు గదులను వైన్ షాప్‌కు ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటి. ఇది సరిపోదని దాని వెనుక వైపు మరో గది అనధికారకంగా ఏర్పాటు చేయడం, దానికి మళ్లీ బ్యాక్ సైడ్ డోర్ "ఏం కేశావా ఏం చేద్దాం అనుకుంటున్నావ్" అనంతపురం క్లబ్ ను. ఇప్పటికే క్లబ్ పై డ్రగ్స్ మాఫియా కన్ను పడిందన్న విషయం అనంతపురం ప్రజలందరికీ తెలిసిందే. గతంలో జరిగిన దాడుల్లోనూ కొకైన్ లాంటి మత్తు పదార్థం వెలుగు చూసింది నిజం కాదా. అడ్డంగా దొరికి క్లబ్ నే మూసేశారు. ఇప్పుడు మీరు వెనకేసుకొస్తున్న ఆ సింధూర వైన్స్ ఏర్పాటు చేసుకున్న బ్యాక్ డోర్ అనధికారిక రూము దేనికి సంకేతం. అసాంఘిక శక్తులను అనంతపురం క్లబ్ లోకి ప్రవేశపెట్టడం కాదా. జిల్లా కలెక్టర్ గారికి అన్నీ తెలుసు. ఆయన ఓపికను సహనాన్ని పరీక్షించొద్దని "మేజర్ న్యూస్" మీకు విన్నపం. మరోసారి ఇలా సత్య కథనాలను అసత్య కథనాలని మీడియా ద్వారా మాట్లాడితే మీ మాజీ కమిటీలో జరిగిన అక్రమాలు, ఫుట్ పాత్ పై ఏర్పాటు చేసుకున్న తోపుడు బండ్ల వద్ద మీరు వసూలు చేస్తున్న దోపిడీపర్వం ఇలా ఒక్కొక్కటి 'మేజర్ న్యూస్' మరో కథనంలో స్పష్టంగా అందరికీ అర్థం అయ్యేలా వివరిస్తామని తెలియజేస్తున్నాము.

## మహిళలకు రక్షణగా
# పోలీస్ వ్యవస్థ ఉంది

**మీరు అన్ని రంగాల్లో రాణించండి.. జిల్లా ఎస్పీ రత్న పిలుపు**

**మహిళా సాధికారత- సవాళ్లు- పరిష్కరాలపై జిల్లా స్థాయి వర్క్ షాప్**

**వివిధ రంగాల్లో రాణించిన మహిళలకు ఘనంగా సత్కారం**

**ఎస్పీ చేతుల మీదుగా జర్నలిస్ట్ ప్రతిమకు సత్కారం**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** మహిళలు తాము ఎంచుకున్న రంగాల్లో స్వేచ్ఛగా రాణించవచ్చని.. మీకు అన్ని వేళలో పోలీసులు రక్షణగా ఉంటారని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్వం సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లాలో మహిళా సాధికారత–సవాళ్లు–పరిస్కారాలు అనే అనే అంశం పె జిల్లా స్థాయి వర్క్ షావు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ రత్న పాల్గొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్కు షాప్ లో సమాజం కోసం ప్రత్యేక సేవాలందించడంతో పాటు వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. వారిలో స్మార్ట్ హెల్మెట్ తయారు చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు విజయ భార్గవి, అనంతపురం, శ్రీసత్యసాయి ఉమ్మడి



జిల్లాల మహిళా సీనియర్ జర్నలిస్ట్ ప్రతిమ ధర్మరాజ్, రజని, కుమారి ప్రియాంక, సరితలు ఉన్నారు. ఈ సందరభంగా జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను మహిళలకు, విద్యార్థినిలకు తెలియజేసారు. ఒక దేశంలో కర్మాగారంలో పని చేసే మహిళలు చేసిన తిరుగుబాటుకు గుర్తుగా ప్రపంచం వ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నట్టు చెప్పారు.

1975లో మొదటి మహిళా దినోత్సవం ప్రారంభించి.. ఈరోజు మహిళలు తమకు కావాల్సిన చట్టాలు, హక్కులు, సంపాదించుకోగలిగారన్నారు. ప్రతి మహిళ రక్షణ కోసం ప్రభుత్వం ఎన్నో రకాల చట్టాలను రూపిందించిందన్నారు. ప్రతి మహిళా ఆడపిల్ల రక్షణ కోసం ఇంటా బయట ఎన్నో హెల్ప్ లైన్ లను పోలీస్ శాఖ ఏర్పాటు చేసిందన్నారు. కాబట్టి ప్రతి మహిళా తన హక్కులను చట్టాలను ఉపయోగించుకుని ధైర్యంగా, భద్రతగా ఉండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఆర్డీటీ సంస్థ ప్రతినిధులు, రెడ్స్ స్వచ్ఛంద ప్రతినిధి భానూజ, డీఎస్పీలు ఆదినారాయణ, విజయ్ కుమార్ మారేందరో ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలను
# లోకేష్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను మంత్రి లోకేష్ దిష్టికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆమె రాష్ట్ర ఐటీ విద్యాశాఖమంత్రి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అంతేకాక సత్య సాయి బాబా జయంతి రోజును మానవ వనరుల దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి నియోజకర్గానికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. పుట్టపర్తి నియోజకవర్గం జిల్లా కేంద్రమైన అందువల్ల పుట్టపర్తి విమానశ్రయాన్ని మరింత అభివృద్ధి పరచే విధంగా అన్ని వసతులతో కూడిన విమానాశ్రయంగా తీర్చిదిద్దాలని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా విమాన సర్వీసులు చెన్నై బెంగళూరు విజయవాడ హైదరాబాద్ ప్రాంతాలకు కొనసాగించేలా చూడాలని కోరారు. 2025 ఈ ఏడాది నవంబర్లో జరిగే భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ శతాజయంతోత్సవాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. సత్య



సాయి బాబా జయంతినీ రాష్ట్ర పండుగ గా గుర్తించి మానవ వనరుల దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి నీ కోరారు. బుక్కపట్నం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులకు నిధులు లేక భవన నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయాయని వాటిని పూర్తిచేసేలా ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇంటర్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని దీనికి లోకేష్ స్పందించి సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలకు ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులతో ఒక కమిటీ వేసి నిధులు ఏర్పాటుకు ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం డిగ్రీ కళాశాల నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పుట్టపర్తి ఎయిర్ పోర్టు అభివృద్ధిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తో ప్రత్యేకంగా మాట్లాడి ప్రభుత్వం ద్వారా ఎలాంటి సహకారం కావాలో చూస్తానని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారనీ తెలిపారు.

## పోలీస్ శాఖలో క్రమశిక్షణ చాలా ముఖ్యం,

**పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురండి : ఎస్పీ వి రత్న**



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్నని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లాకు కేటాయించిన నూతన ప్రొబేషనరీ ఎస్.ఐ.లు ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిజాయితీ, క్రమ శిక్షణ, పారదర్శకత, జవాబు దారీతనం, నూతన టెక్నాలజీతో విధులు నిర్వహించాలన్నారు .ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో టెక్నాలజీ ని ఉపయోగించి ఉత్తమ ఫలితాలను రాబట్టి ప్రజలకు మరింత సేవ చేసేలాగా చూడాలన్నారు. నాలుగు నెలల పాటు గ్రేహౌండ్, శిక్షణలో బేసిక్ పోలీసింగ్ విధానం గురించి పూర్తిస్థాయిలో ప్రతి అంశాన్ని క్షుణంగా తెలుసుకోవాలన్నారు. రెండు నెలలపాటు బెటాలియన్, ఒక నెలపాటు ఎక్స్ట్రిమిస్ట్ పోలీస్ స్టేషన్లో విధులు, ఒక నెల పాటు వెపన్స్ ను ఎలా ఆపరేట్ చేయాలి అన్న విషయాలపై శిక్షణ ఉంటుందన్నారు. అన్నిటిని ఎదుర్కొని ఈ శిక్షణ కాలాన్ని పూర్తి చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు, ఎ ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఏవో సుజాత, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ ఐ లు , మహేష్, వలి, ఆర్ఎస్ఐలు వీరన్న, ప్రదీప్‌సింగ్, నూతన ప్రొబేషనరీ ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

## నేడు లక్ష్మీ నరసింహ స్వామి హుండీ లెక్కింపు

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణం లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని నేడు ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు చేయబడు తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉండి లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనే సిబ్బంది, వ్యక్తులు ప్రభుత్వ నిబంధనల మేరకు పురుషులు పంచే, కండువా తో రావాలని, ఎవరు కూడా సొంత నగదుతో రాకూడదని తెలిపారు. బంగారం, సెల్ ఫోన్, ఇతర విలువైన వస్తువులు తీసుకొని రాకూడదని ఆయన కోరారు.



## ఉద్యాన పంటలు ప్రభుత్వ రాయితీలపై అవగాహన కార్యక్రమం

**- పాల్గొన్న ప్రధాన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం**

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** ఎస్సీ రైతులకు ఉద్యాన పంటల సాగుపై మెలకువలు, ప్రభుత్వ రాయితీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఎస్సీ, రైతులకు ఉద్యాన పంటల సాగు పై మెలకువలు మరియు ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ సుబ్రహ్మణ్యం హాజరై అయ్యి ఉద్యాన పంటలైన కూరగాయలు , పూలు,పండ్ల తోటల సాగులో మేలైన యాజమైన పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, మరియు మామిడి ,అరటి చీని, దానిమ్మ ,పంటలో అధిక దిగుబడి మరియు నాణ్యత కొరకు చేపట్టవలసిన నూతన వంగడాలు, హైబ్రిడ్ రకాలు, ఎరువుల యాజమాన్యం, మార్కెటింగ్, వాతావరణం అనుకూలంగా పంటల సాగు విషయాలపైన రైతులతో చర్చించడం అయినది. ఉద్యాన అధికారి శైలజ ఉద్యాన శాఖ ద్వారా ఎస్సీ రైతులకు ఎంఐడిహెచ్ పథకం కింద కొత్తగా పండ్ల తోటలు పెట్టుకుని రైతులకు మూడు సంవత్సరాల వరకు మరియు టమోటా పంట సాగు షేకింగ్ విధానం ద్వారా చేసుకున్న రైతులకు 40% రాయితీ మరియు ఉద్యాన యాంత్రికరణ ద్వారా ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్స్ , మినీ ట్రాక్టర్స్, తైవాన్ స్ప్రేయర్స 50% రాయితీ ఇవ్వబడును అని రైతులకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ వసంత కుమార్, గ్రామఉద్యానసిబ్బంది కావ్య, నరేష్,నేత్ర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత, సవాళ్లు.. పరిష్కారాలు : జిల్లా ఎస్పీ వి రత్న



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** మహిళలు ఎప్పుడూ తలెత్తుకొని బతకాలని సవాళ్లను అధిగమించాలని ఎస్పి రత్న సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి సాయి ఆరామం లో మహిళా సాధికారత సవాళ్ల పరిష్కారాలు అనే అంశంపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ రత్న మాట్లాడుతూ గతంతో పోలిస్తే ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని పురుషులతో సమానంగా నైపుణ్యం పెంపొందించుకోవడంలో మహిళలు ముందుండాలన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగా అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు. ఇండియన్ పీనల్ కోడ్ లో మహిళల భద్రతకు అనేక హక్కులు ఉన్నాయని వాటి గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి తల్లిదండ్రి స్త్రీ పురుష భేదం లేకుండా పిల్లలను పెంచాలన్నారు ఆడపిల్లలను బాగా చదివించగలిగితే వారికి అదే ఆస్తి అన్నారు. అనంతరం సమాజం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన ఉత్తమ మహిళలను ఎస్పీ రత్న శాలువా కప్పి సన్మానించారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.34 లక్షలు జెడ్పి నిధులు మంజూరు



**అగళి మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ నిధుల కింద మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి 34 లక్షలు అగళి మండలానికి నిధులు మంజూరైనట్లు జడ్పీటీసీ ఉమేష్ తెలిపారు. ముత్తేపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, దొక్కలపల్లి వద్రహట్టి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు, ఇరిగేపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు, నరసంభూది లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 4 లక్షలు, మధూడి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు, ఆలూడి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, అదేవిదంగా రాగే లింగనపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు, మంజూరైనట్లు జడ్పీటీసీ ఉమేష్ తెలిపారు. త్వరలో ఆయా గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు జెడ్పిటిసి ఉమేష్ తెలిపారు.

## క్లోరినేషన్ పరీక్షలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని జోగిపేట పంచాయతీ చిన్న ఎల్లంపల్లి ప్రాథమిక పాఠశాలలో గల ఓవర్ హెడ్ ట్యాంకు లో మండల వైద్యాధికారి ఆదేశాలు మేరకు సిహెచ్ ఓ రామ చంద్రారెడ్డి నేతృత్వంలో ట్యాంకులో కల నీటికి ఆర్తో లిడిన్ క్లోరో స్కోప్ ద్వారా క్లోరినేషన్ పరీక్షలు నిర్వహించారు. 1.1 పి పి యం మిగులు క్లోరిన్ శాతం గా గుర్తిం చారని, దీని ద్వారా ఆ ట్యాంకులో గల నీటిని మంచినీరుగా వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న పర్వీన్ బాను



**కదిరి రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలోని కౌలేపల్లి వద్ద నూతనంగా నిర్మించిన సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్ భాను హాజరై.. జ్యోతి ప్రజ్వలన సైతం చేశారు. సందర్భంగా అని విద్యార్థులకు పలు విషయాల గురించి విపులంగా తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి ప్రతిష్టాపన కుంభాభిషేక మహోత్సవం

**జ్యోతి స్వరూప అయ్యప్ప సేవా కమిటీ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శాంతినగర్ గంగమ్మ గుడి దగ్గర గల జ్యోతి స్వరూప అయ్యప్ప స్వామి దేవాలయంలో జ్యోతి స్వరూప అయ్యప్ప స్వామి వారి స్థిరబింబ, అష్ట బంధన ప్రతిష్టాపన, కుంభాభిషేక మహోత్సవ వేడుకలు అయ్యప్ప సేవా కమిటీ, భక్తాదులు, దాతలు, ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా కమిటీ వారు మాట్లాడుతూ ఈ మహోత్సవ వేడుకలు ఈ నెల నాలుగవ తేదీ నుండి ఆరవ తేదీ వరకు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా అర్చకుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించామని తెలిపారు. గంగపూజ, గోపూజ యాగశాల ప్రవేశం రక్షాబంధన, హెూమాలు, వేద పారాయణం, ప్రధాన కుంభారాధన, యంత్ర స్థాపన, అయ్యప్ప స్వామి వారి మాల మంత్ర హెూమం, మహా కుంభాభిషేకం అత్యంత వైభవంగా అర్చకుల నడుమ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం వందల సంఖ్యలో అన్నదాన



కార్యక్రమాన్ని కూడా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం హిందూపురం ఏఎస్. సునీల్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి పోలంకి రవీంద్ర, గోపాల్ నాయక్, అయ్యప్ప స్వామి భక్తాదులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాధన హై స్కూల్ విద్యార్థినిని అభినందించిన ఆర్డిఓ

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల సాధన హైస్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న వర్ధి జాహ్నవి ను ఆర్డిఓ మహేష్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి , గిఫ్ట్ తో పాటు ఘనంగా సత్కరించారు. అనంతరం డిఏఓ కతిజున్ కుబ్రా కూడా జాహ్నవిని అభినందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే అబాకస్ వేదిక్ మ్యాథ్స్ రాష్ట్ర స్థాయి , జాతీయస్థాయిలో ప్రతిభ ఘనపరిచి ఇంటర్నేషనల్ స్థాయికి ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అబాకస్ మాథ్స్ అనేది మెదడుకు మంచి నైపుణ్యమును పెంచుతుందని తెలిపారు. జాహ్నవి ప్రాథమిక దశ నుండి ఏడవ తరగతి వరకు తరగతిలోనే ప్రథమ రావడం మరింత సంతోషించదగ్గ విషయమని తెలిపారు. వీరి తల్లిదండ్రులు చదువుపై ప్రోత్సహించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్లాలని వారు ఆశీర్వదించారు. శ్రీ సత్య సాయి జిల్లా తో పాటు ధర్మవరం పేరును కూడా ఇంటర్నేషనల్ స్థాయికి జాహ్నవి




తీసుకొని వెళ్లడం అభినందించినదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ భువనేశ్వరి దేవి, అబాకస్ వేదిక్ మాథ్స్ టీచర్ మంజుల దేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను పెనుగొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఆనంద్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చౌక ధాన్యపు దుకాణాన్ని



యండియూ వాహనాల్లో సరుకులు పంపిణీ పరిశీలించి సరుకులను అందజేశారు. తూనికల్లో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా లబ్ధిదారులకు సరుకులు అందజేయాలని డీలర్లకు సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. రీ సర్వే పనుల వివరాలను తెలుసుకొని సర్వేర్లకు తగు సూచనలు తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని మరియు ఆరోగ్య కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అక్కడున్న సమస్యలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉదయ శంకర్ కుమార్, వీఆర్వో రామ్మోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్‌కి ఏఎస్ఐగా పదోన్నతి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గత రెండు సంవత్సరాలుగా హెడ్ కానిస్టేబుల్ గా పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారాయణస్వామి కి ఏ ఎస్ ఐ గా పదోన్నతి రావడం సంతోషదాయకంగా ఉందని ఎస్సై రమేష్ బాబు పేర్కొన్నారు. గురువారం ఆయన పదోన్నతి బాధ్యతలు స్వీకరించిన నారాయణస్వామి ఏఎస్ఐ కె పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అభినందనలు ఈ సందర్భంగా తెలియజేశారు ఆయన నీతికి నిజాయితీకి విధులు నిర్వర్తనలో సక్రమంగా ప్రవర్తనతో ఉండేవారిని ఎక్కడా కూడా ఎలాంటి చిన్న అవినీతి మరక లేకుండా ఉన్నారని ఇలాంటి వ్యక్తికి పదోన్నతి లభించడం అందరికీ శుభపరిణామని ఈ సందర్భంగా వ్యక్తపరిచారు.



## విద్యార్థులకు ఒత్తిడి

### ఎదుర్కొనే విధానంపై అవగాహన



**రామగిరి మేజర్ న్యూస్:** ఉన్నతాధికారుల. ఆదేశాల మేరకు గురువారం రామగిరి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఓపెన్ హౌస్ నిర్వహించబడింది అని రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ, న్యాయ ప్రక్రియ, భద్రతా చట్టాలు మరియు వారిపై దొర్లే ప్రమాదాలను ఎలా నివారించుకోవాలో వివరించబడింది. అలాగే కేజీబీవీ హాస్టల్ లో "హాపీ హవర్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో "టగ్ ఆఫ్ వార్" (రాయితీ పోటీలను) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ పోటీ ద్వారా బృందస్ఫూర్తి, మానసిక స్థైర్యం మరియు ఒత్తిడిని ఎదుర్కొనే విధానాలను వివరించామని,. ఆట ద్వారా ఒత్తిడి నిర్వహణ మరియు జట్టు పని ఎంత ముఖ్యమో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పోలీసులు ప్రజలకు అందించే సేవలపై అవగాహన పెరిగింది. . ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల భద్రత, నైతికత, మరియు న్యాయ అవగాహన పెంపొందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. .

## నూతన ఎమ్మెల్సీకి అభినందనలు

# తెలియజేసిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

**రామగిరి మేజర్ న్యూస్:** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీచేసి అఖండ మెజారిటీతో గెలుపొందిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గుంటూరు నగరంలోని వారి నివాసంలో గురువారం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కలసి అభినందనలు తెలియజేశారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు, గ్రాడ్యుయేట్లు, యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించి, అలాంటి నాయకత్వానికి మద్దతుగా నిలిచి, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను అఖండ మెజార్టీతో గెలిపించినందుకు వారికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు.



## అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న రామగిరి

**ఏళ్ల తరబడి నోచుకోని రోడ్డుకు మహర్దశ..**

**పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు ..**

**రామగిరి మేజర్ న్యూస్** మండల కేంద్ర పరిధిలోని ఎన్ ఎస్ గేట్ నుంచి పేరూరు కు వెళ్లే ప్రధాన రహదారి పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద ఎన్నో ఏళ్ల తరబడి రోడ్డు చాలా అధ్వానంగా ఉండేది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురై ప్రమాదాలకు గురయ్యేవారు. వర్షాకాలం వచ్చిందంటే గుంతలు ఏర్పడి ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉండేది. గత వైసిపి పాలనలో గ్రామస్తులు ఎన్నోసార్లు విన్నవించుకున్న ఆ రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదు. మన ప్రియతమ నేత రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతో ఈ రహదారికి మోక్షం ఏర్పడింది. అభివృద్ధి అంటే పరిటాల కుటుంబమని, బలహీన వర్గాల కోసం పరిటాల కుటుంబం ఎప్పుడు అండగా ఉండి వారి కోరుకున్నవి నెరవేర్చుతారని తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ నాయుడు ఈ సందర్భంగా రామగిరి ప్రజలు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు క్రాంతి, బూత్ కన్వీనర్ కంచుకుంట దుర్గప్ప, దుబ్బార్లపల్లి బూత్ కన్వీనర్ ఓబులపతి, వడ్డే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి నిత్యావసర

# సరుకులను పంపిణీ చేసిన తారక్ చేయూత ట్రస్ట్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వైయస్సార్ కాలనీలో నివాసముంటున్న కీర్తిశేషులు పుల్లప్ప కుటుంబానికి తారక్ చేయూత ట్రస్ట్ వారు ఒక నెలకు సరిపడు నిత్యావసర సరుకులను (సరుకు విలువ 6000) అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా వైయస్సార్ కాలనీలో భర్త పుల్లప్ప, బార్య కళావతి, కుమారుడు వంశీ నివాస ఉంటున్నారు. అనుకోకుండా భర్త పుల్లప్ప జీవనోపాధి లేకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నారు. అనంతరం కుటుంబం పెద్దదిక్కు పోవడంతో తినడానికి తిండి లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం స్థానికులు తారక్ చేయూత ట్రస్ట్ కు తెలియజేశారు. సమాచారాన్ని అందుకున్న అక్కడకు చేరుకొని తమ వంతుగా నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. మృతుడు పుల్లప్ప చేనేత వ్యవస్థపై ఆధారపడి మగ్గం నేర్చుకుంటూ జీవనం పొందేవాడు. హఠాత్తుగా పక్షపాతం రావడంతో కుటుంబం చినాభిన్నమయింది. పక్షపాతంతో మగ్గం పని చేయలేక, ఇల్లు గడవక మనస్థాపం చెంది పెద్దదిక్కు అయినా పుల్లప్ప ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగిందని ట్రస్ట్ వారు తెలిపారు. ఏది ఏమైనా ఈ కుటుంబాన్ని ఆదుకోవడం పట్ల తమకు ఎంతో సంతృప్తి సంతోషం కలిగిందని తెలిపారు. తదుపరి కుటుంబ సభ్యులు తారక్ చేయుత ట్రస్టుకు కృతజ్ఞతలను తెలియజేశారు.

## మామిడి చెట్లు అగ్నికి ఆహుతి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పెదపల్లి గ్రామానికి చెందిన కాయల చంద్రాయుడు అనే రైతుకు చెందిన మామిడి చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. గ్రామ సమీపంలో. చిత్రావతినది పరివాహక ప్రాంతం సమీపంలో మూడు ఎకరాల్లో సాగుచేసిన మామిడి చెట్లు, స్పీకర్లు, పైపు లు కాలి బూడిదయ్యాయి. పక్కన ఉన్న కొండకు ఆకతాయిలు రాత్రి వేళల్లో నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న మామిడి తోపును ఆవరించి సుమారు వంద చెట్లకు పైగా అగ్ని కీళ్లలో చిక్కుకున్నాయి. దాంతోపాటు వ్యవసాయ పరికరాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి పైపులు, స్ప్రింకర్లు, విద్యుత్ సర్వీస్ వైర్ ,పీ వీ సి పైపులు కాలి బూడిదయ్యాయి. దాంతో రైతు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. తమను ఆదుకోవాలని రైతు చెంద్రా రాయుడు కోరారు. 8 సంవత్సరాల నుండి ఆరుగాలం కష్టపడి తీరా కాయ పూత దశకు వచ్చినప్పుడు ఇలా కావడం పట్ల ఆయన తీవ్ర మనస్థాపానికి గురి అయ్యారు. కావున రైతును ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ.. ఇద్దరు ఉపాధ్యాయులకు తీవ్ర గాయాలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ పట్టణ శివారులో అడవి బ్రాహ్మణపల్లి రహదారిలో గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వస్తున్న ఉపాధ్యాయులు నరేష్, మహబూబ్ బాషా లను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాల పాల య్యారు. మండల పరిధిలోని పెద్దన్నగారి పల్లెలో ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నరేష్, మహబూబ్ బాషా విధి నిర్వహణ అనంతరం ముదిగుబ్బ మండల కేంద్రానికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదం లో ఇరువురు ఉపాధ్యాయులు తీవ్ర గాయాల పాలయ్యారు. అదే దారిలో వస్తున్న మరో పాఠశా లలకు చెందిన ఉపాధ్యాయులు ప్రమాదంలో గాయ పడిన వారిని గుర్తించి చికిత్స నిమిత్తం తరలించారు. బాధితులను బత్తలపల్లి ఆర్డీడి ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించార. ఈ ప్రమాదంలో గాయపడ్డ మహబూబ్ బాషా గత కొన్ని నెలల క్రితం ద్విచక్ర వాహనం నుండి కిందపడి గాయాల పాలు కాగా జనవరి నుండి విధులకు హాజరవుతున్నారని ఇంతలోనే ఈ ప్రమాదం జరగడం బాధాకరమని ఉపాధ్యాయులు తెలిపారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ముత్తేపల్లి ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు తనిఖీ చేశారు. రాగిజావను పరిశీలిస్తూ మధ్యాహ్న భోజనం పథకంలో మెనూ ప్రకారం భోజనాలను విద్యార్థులకు అందించాలని ఏజెన్సీకి సూచించారు. అనంతరం స్కూల్ రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల చేత తెలుగు పాఠ్యాంశాన్ని చదివించగా విద్యార్థులు చాలా చక్కగా చదివినట్లు తెలిపారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారం



రొద్దం, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద ప్రధాన రహదారిలో ఉన్న డ్రైనేజీ సమస్యను అధికారులు పరిష్కరించారు. గత నెల సూర్య దినపత్రికలో "ప్రమాదాలు జరిగితే గాని స్పందించరా.?" అనే కథనం ప్రచురితమైంది. దీనిపై పంచాయతీ అధికారులు సర్పంచ్ రూప, ఈఓపిఆర్డి గోవిందప్ప, స్పందించి పరిశీలించి డ్రైనేజీ మరమ్మతులు చేపట్టారు. పాత చారులు వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారిస్తే ప్రజలు హర్షిస్తారు. వారిని గుర్తు పెట్టుకుని గౌరవిస్తారు, అధికారులు అంటే ఇలా ఉండాలని ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## నలుగురు జూదరులు అరెస్టు.. నగదు స్వాధీనం.



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని కర్ణాటక నాగేపల్లి గ్రామ శివారులో చాపచెరువు గుట్టలో పేకాట ఆడుతున్నారన్న నలుగురు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 51, 530 నగదు స్వాగతం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై లింగన్న తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పేకాట పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించమని, ఇందులో భాగంగా తన సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరం పై దాడులు నిర్వహించి, నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ 51,530 నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై లింగన్న తెలిపారు. జూదరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## కట్నేమారమ్మ దేవత ప్రతిష్టాపన



అగళి మేజర్ న్యూస్ :అగళి మండలం నందరాజనపల్లి గ్రామంలో మండల ఉపాధ్యక్షురాలు గాయత్రి హేమంత్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కట్నేమారమ్మ దేవత ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోదరుడు మాజీ సర్పంచ్ చంద్రప్ప, స్థానిక నాయకులు జడ్పీటీసీ ఉమేష్, పి. బ్యాడిగెర ఎంపీటీసీ సురేష్, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కె. ఎన్ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మండల బిసి సెల్ అధ్యక్షులు రాజగోపాల్, మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు భూతరాజు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత్ రాజు వారికి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు.

## అగళికి చేరిన 10 వ తరగతి ప్రశ్నాపత్రాలు

**అగళి మేజర్ న్యూస్** : ఈనెల 17 నుంచి 10వ తరగతి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ప్రశ్న పత్రాలు గురువారం పోలీసు బందోబస్తు మధ్య అగళి పోలీస్ స్టేషన్లో భద్రపరిచారు. కేజీబీవీ సెంటర్లో 170 మంది విద్యార్థులు,మోడల్ స్కూల్స్ సెంటర్లో 200 మంది విద్యార్థులు మొత్తం మండల వ్యాప్తంగా 370 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు ఈ ఏడాది రాస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ నాయుడు తెలిపారు రెండు సెంటర్లలో పరీక్షలు రాయడానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కేజీబీవీ సెంటర్లో డెస్క్ లు తక్కువగా ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు.

## పాత ఎల్ఐసి భవనాన్ని సీజ్ చేసి తాళం వేసిన మున్సిపల్ అధికారులు



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పురపా లక శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. మున్సిపల్ పరిధిలోని ప్రజలు తమ ఇంటి పన్నులు, నీటి పన్నులు ,ఖాళీ జాగా పన్నులు ఈనెల 31 వ తేదీ లోపు 100% చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. పన్నుల చెల్లింపుకై మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 8 గంటల నుండి అధికారులు ఉంటారని పనులు చెల్లించాలని ఆయన కోరారు. ఎక్కువ మతం పన్ను బకాయిలు గల ఇళ్లను, షాపులు గుర్తించి మొదటి ప్రాధాన్యతగా వసూలు చేస్తున్నా మని, ఎల్ఐసి పాత భవనం కు పనులు చెల్లించకపోవడంతో గురువారం భవనాన్ని చేసి తాళం వేసినట్లు కమిషనర్ తెలిపారు. పట్టణవాసులు సకాలంలో పన్నులు చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ మహిళా రైతు రజనిని సన్మానించిన జిల్లా ఎస్పీ రత్న

**మడకశిర మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ మహిళా రైతు రజనికి యస్పి రత్న శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందచేశారు.. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకృతి వ్యవసాయం లో వివిధ మోడల్లను సాగు చేస్తు, మంచి ఫలితాలు సాధిస్తున్న రజిని ని. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఎస్పీ రత్న తన



కార్యాలయంలో గురువారం అవార్డును అందచేసి, శుభాకాంక్షలు తెలిపా రు. ప్రకృతి వ్యవసాయంలో ఇంకా ముందుకు సాగుతూ, మరిన్ని అవార్డులు సాధించాలని మహిళా రైతుకు ఎస్పీ రత్న సూచించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న, పోలీస్ అధికారులు, రైతు రజని, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక అక్రమ మద్యం సీజ్

### 6 మంది అరెస్ట్ 418 మద్యం ప్యాకెట్లు స్వాధీనం



హిందూపురం మేజర్ న్యూస్: ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు హిందూపురం సిఐ లక్ష్మీ దుర్గయ్య ఆధ్వర్యంలో హిందూపురం రూరల్ మండలం పరిధిలో రెండు రోజుల గాను కర్ణాటక రాష్ట్ర అక్రమ మద్యం గురించి దాడులు జరుపగా హిందూపూర్ మండలం,కోళ్లకుంట గ్రామము నకు చెందిన వెంకటేష్ ను, కోడిగేనాహళ్లి కురుబ గిరీష్ కుమార్ ను, గొల్లాపురం యం. జయలక్ష్మి ని, మేలాపురం క్రాస్ నందు లత, లక్ష్మి, భూపతి, సదాశివా నగర్ కి చెందిన మొదలుగు ఆరుగురు ముద్దాయిల నుండి ఐదు బాక్సుల హయవార్డ్స్ విస్కీ, ఒరిజినల్ ఛాయిస్ విస్కీ మొత్తం 418 టెట్రాప్యాకెట్స్ (37.62 లీటర్లు) కర్ణాటక రాష్ట్ర మద్యం రవాణా చేస్తుండగా సదరు మద్యము స్వాధీన పరచుకొని, ఆరుగురు వ్యక్తుల మీద కేసులు నమోదు చేయడమైనది అని హిందూపురం ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలియజేశారు. ఈ దాడుల లో మొబైల్ స్క్వాడ్ సీఐ గురునాథ్ రెడ్డి, ఎస్ఐ లు పృథ్వీ రాజ్, ఫరూక్, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ, సతీష్, వెంకటేష్, కానిస్టేబుల్స్ ఆంజనేయులు, సురేష్, సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగదామా, ఉష్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొనడమైనది.

## 8న మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : దేవాలయ అభివృద్ధి కమిటీ, గ్రామ పెద్దలు, దాతల సహకారంతో మండల పరిధిలోని చెంచువారి పల్లి తండాలో చేపట్టిన నూతన దేవాలయం లో శనివారం గిరిజనుల కుల దేవత అయిన మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని గ్రామస్తులు కోరారు. దేవాలయ ప్రారంభోత్సవం, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆరవ తేదీ నుండి ప్రత్యేక పూజలు హెూమాలు ప్రాణ ప్రతిష్ట తదితర కార్యక్రమాలను నిర్వహించి శనివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, పూజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. భక్తుల పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, శ్రీరామ్ నాయక్, నాగేష్ నాయక్, నర్సి నాయక్, సర్పంచ్ పాపయ్య, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత సవాళ్లు, పరిష్కారాలు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భం గా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత, సవాళ్లు, పరిష్కారాలు అనే అంశంపై విద్యార్థినులకు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ వలి భాష ఆధ్వర్యం లో వివరాలు తెలియ జేశారు.ఈ మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటారు, ప్రాముఖ్యత అవసరం అనే విషయాలను , విద్యార్థినిలకు తెలియ చేసారు. అసలు ఈ మహిళా దినోత్సవం ఒక దేశంలో కర్మాగారం లో పని చేసే మహిళలు చేసిన తిరుగుబాటు ఈ రోజు ప్రపంచం వ్యాప్తంగా మహిళా దినోత్సవ జరుపుకునే విధంగా గా చేసిందన్నారు. 1975 న మొదటి మహిళా దినోత్సవం ప్రారంభించ ఈరోజు మహిళలు తమకు కావలసిన చట్టాలు, హక్కులు, సంపాదించు కోగలిగారు అన్నారు. ప్రతి మహిళా రక్షణ కోసం ప్రభుత్వం ఎన్నో రకాల చట్టాలను రూపిండించిందన్నారు. ప్రతి మహిళా ఆడపిల్ల రక్షణ కోసం ఇంట బయట ఎన్నో హెల్ప్‌లైన్‌లను పోలీస్ శాఖ ఏర్పాటు చేసిందన్నారు. కాబట్టి ప్రతి మహిళా తన హక్కులు, చట్టాలు ఉపయోగించుకుని సంతోషం గా భద్రత గా ఉండాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అమల పోలీస్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

**- అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశం**





**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం అమలు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాన్యువల్ స్కావెంజర్స్ వ్యవస్థ నిర్మూలనపై మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా పంచాయతీ అధికారి మరియు సంబంధిత అధికారులతో జిల్లా విజిలెన్స్ కమిటీ (మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం - 2013) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకురావడానికి మెంబర్లు కృషి చేయాలన్నారు. మ్యాన్ హోల్ లో మనసులను దింపుతున్నారని, ఇంతకుముందు అలా చేసిన అధికారులపై విచారణ చేసి షోకాజ్ నోటీసులు ఇచ్చి తగిన చర్యలు తీసుకోవాలని తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు. ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పారిశుద్ధ కార్మికులకు అన్ని మున్సిపాలిటీలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. పారిశుద్ధ కార్మికులకు బట్టలు, సబ్బులు, రేడియో జాకెట్, బ్లౌజులు, యూనిఫామ్, తదితర అన్ని రకాల పరికరాలు అందించడంతోపాటు వాటిని రోజు ఉపయోగించేలా చూడాలని, ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలలో సఫాయికర్మచారిలు ఉన్నారని, వారికి ప్రాధాన్యత ఇచ్చి రుణాలు, శిక్షణ అందించేలా చూడాలని మున్సిపల్ కమిషనర్, ఎల్డిఎంలను ఆదేశించారు. గతంలో మాన్యువల్ స్కావెంజర్స్ గా పనిచేసిన వారికి ప్రభుత్వం నుంచి ఏ విధమైన సాయం అందించారో నివేదిక అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా మాన్యువల్ స్కావెంజర్స్ పనిచేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే ధ్రువీకరణ చేయాలని ఆదేశించారు. నెలకు ఒకసారి పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించాలని, వారి కుటుంబ సభ్యులకు కూడా హెల్త్ చెకప్ చేయాలని, క్యాంపులకు ఎంతమంది వచ్చారు అనేది రిపోర్టు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా మెంబర్ పెన్నోబులేసు మాట్లాడుతూ గతంలో పనిచేసిన మాన్యువల్ స్కావెంజర్స్ కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పనకి అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయమై ఆయా కాలనీలలో మెప్మా కోఆర్డినేటర్స్ తో కలిపి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అధికారుల దృష్టికి ఎలాంటి సమస్య వచ్చినా దానిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, డ్వామా పిడి సలీమ్ బాషా, హౌసింగ్ పిడి శైలజ, ఎల్డిఎం నర్సింగరావు, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిఎంఅండ్హెచ్ఓ డా.ఈబి.దేవి, మెంబర్లు వినోద్ కుమార్, రియాజ్ భాష, పద్మావతి, మున్సిపల్ కమిషనర్ లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో పారదర్శకత, నిష్పక్షపాతం, అంకితభావం ముఖ్యం

**పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురండి**
**జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లాకు కేటాయించిన నూతన ప్రొబేషనరీ ఎస్.ఐ.లు... వీరంతా ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకుని క్షేత్ర స్థాయి విధి నిర్వహణ కోసం వచ్చిన వారే..ఈ 17 మంది నూతన ప్రొషనరీ ఎస్సైలతో జిల్లా ఎస్పీ గురువారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రజల్లోకి వెళ్తున్న వీరికి ఏమి చేయాలి, ఏమి చేయకూడదు, ఎలా ఉండాలి, తదితర అంశాలపై దిశానిర్ధేశం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...... విధి నిర్వహణలో నీతి, నిజాయితీ, నిష్పక్షపాతంగా... క్రమశిక్షణ, పారదర్శకత, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో టెక్నాలజీ ని ఉపయోగించి ఉత్తమ ఫలితాలను రాబట్టి ప్రజలకు మరింత సేవ చేసేలాగా చూడాలన్నారు. పి.జి.ఆర్.ఎస్. ఫిర్యాదులను అప్లోడ్ చేయు విధానం, ఎఫ్.ఐ.ఆర్., ధర్యాప్తుకు సంబందించిన రికార్డులను రాయడం, కేసులను ఏ విధంగా చేధించాలి, సి.సి.టి.ఎన్.ఎస్., డ్రోన్స్ ను ఉపయోగించడం, సి.సి.కెమెరాలను ఉపయోగించు విధానం గురించి... మరియు కేసు డైరీ రాయడం, నేర స్థలాన్ని ఏవిధంగా పరిశోధించాలి, బంధోబస్త్ ఏవిధంగా వేయాలి, ఏ విధంగా నిర్వహించాలి, పోలీస్ స్టేషన్ నిర్వహణ, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న వివిధ క్రైమ్ రికార్డ్స్ లను ఏ విధంగా నిర్వహించాలి మొదలగు అంశాల గురించి క్షుణ్ణంగా నేర్చుకోవాలని సూచించారు. ఈక్రమంలో ఎదురయ్యే అనుమానాలను అనుభవజ్ఞులైన అదికారులను అడిగి తెలుసుకుని నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, ఆర్ ఐ లు మధు, రాముడు, ఎస్బీ ఎస్సై వెంకటకృష్ణ, నూతన ప్రొబేషనరీ ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

## నెమలి వాహనంపై
# విహరించిన చంద్రమౌళీశ్వరుడు





ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణములోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠంలో వెలసిన శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి మూడోరోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా నెమలి వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. సప్తమి గురువారం వేకువ జామునే ఆలయ అర్చకులు విరూపాక్షయ్య గవి మఠంలో వెలసిన శ్రీ గవి సిద్దేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం అనంతరం విశేష పూజలు నిర్వహించారు. శ్రీ గవిమఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గవి మఠం పీఠాధిపతులు శ్రీ చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్, మేనేజర్ రాణి పర్యవేక్షణలో ఉత్తరాధికారి శ్రీకరిబసవ రాజేంద్ర స్వామి ఆధ్వర్యంలో రాత్రి 8 గంటలకు శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ మూర్తిని సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తజన సందోహం నడుమ స్వామి వారిని ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగించారు. తదనంతరం ఉత్సవమూర్తిని తిరిగి గవి మఠం ప్రాంగణానికి చేర్చారు. నెమలి వాహనంపై ఊరేగుతున్న చంద్రమౌళీశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు పాటిల్ నిరంజన్ గౌడ్, మోపిడి చంద్ర, ఆమిద్యాల యోగేష్, చీకుల గురికి బొజ్జప్ప, ఎంపీ మల్లికార్జున, నీలకంఠ,ఆలయ సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, రఘు, వెంకటేశులు, కరిబసీ, గణేష్, నాగన్న గౌడ్, మహేంద్ర గౌడ్, పాలాక్షి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఉరవకొండ అర్బన్ ఎస్సై జనార్ధన్ నాయుడు తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# షిర్డీసాయి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** నగరంలోని కోవూరు నగర్ లో నిర్వహించిన షిర్డీసాయి విగ్రహ ప్రతిష్ట మేయర్ మహమ్మద్ వసీం కార్యక్రమంలో పాల్గొ న్నారు. నగరంలోని 38వ డివిజన్ పరిధిలోని షిర్డీసాయి సాయిబాబా నూతన విగ్రహ ఏర్పాటు పూజా కార్యక్రమాలలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గత మూడు రోజులుగా ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించి గురువారం పూర్ణాహుతి అనంతరం నూతన షిర్డీసాయి బాబా విగ్రహ ప్రతిష్ట భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, కమల్ భూషణ్,వైసీపీ నాయకులు ఖాజా,కాకర్ల శీనా,ఆలయ కమిటీ ప్రెసిడెంట్ కేశవయ్య, కమిటీ సభ్యులు కుమార్,భాస్కర్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సర్వేనెంబర్ 650లో అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలి

-ఇలా బినామీ పేర్లతో ఒక్కొక్కరు 2 లేదా3 ప్లాట్లు పొందారు
-ఇందులో వైసిపి, ప్లంబర్స్ యూనియన్ నాయకులు కుమ్మక్కై దోచేశారు
-ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్ కు సిపిఐ నాయకులు ఫిర్యాదు



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని 650 సర్వే నెంబర్లు గత ప్రభుత్వ ఉద్యోగం జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి అర్హులైన వారికి న్యాయం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు డిమాండ్ చేశారు. గురువారం మధు సిపిఐ నాయకులతో కలిసి ఆర్డిఓ, కమిషనర్ కు వేరువేరుగా ఫిర్యాదులు చేశారు. ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ ఏవో గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో సర్వేనెంబర్ 650లో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయి. గతంలో ప్లంబర్స్ కు కేటాయించిన ఈ భూమి తమదని పట్టణానికి చెందిన మరో వ్యక్తి కోర్టునాశ్రయించడంతో కోర్టు కూడా ప్లంబర్స్ కు అనుకూలంగా తీర్పునిచ్చినట్లు పేర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ తీర్పు విలువడగా ప్లంబర్ ఆ సోసియేషన్ లోని కొందరు వ్యక్తులు అప్పటి అధికార పార్టీ నాయకులతో కుమ్మకై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తోటి ప్లంబర్లకే కుచ్చుటోపి పెట్టేశారని అని పేర్కొన్నారు. 650 సర్వే నెంబర్లు ప్లంబర్స్ అందరికీ కావలసినంత స్థలం ఉన్నప్పటికీ గత ప్రభుత్వం పెద్దలతో కుమ్మక్కై ప్లంబర్స్ లోని యూనియన్ నాయకులు కలసి ఎవరికివారు అందిన కాటికి దోచుకున్నారాన్నారు. ప్రధానంగా ఇక్కడ పట్టాలు పొందిన వారు ఒకరైతే నిర్మాణాల్లో మరో ఉండడం చూస్తుంటే ఇక్కడ భారీ ఎత్తున అవినీతి కుంభకోణానికి దారి తీసినట్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఒక్కొక్కరు రెండు నుంచి మూడు ప్లాట్లు కూడా బినామీ పేర్లతో పట్టాలు పొందారు. అందులో 21వ నెంబర్ ప్లాట్ ను ఏకంగా అప్పటి తహసిల్దార్ బినామీ పేరుతో రాయించి భారీ ఎత్తున సొమ్ము చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సర్వే నెంబర్లు ఎవరెవరికి పట్టాలి కేటాయించారు ప్రస్తుతం ఆ స్థలంలో ఎవరెవరు కొనసాగు తున్నారనే విషయంపై కూలంకసంగా విచారించి చర్యలు తీసుకోవడం ద్వారా అసలైన లబ్ధిదారులకు మేలు జరిగే అవకాశం ఉంటుందని కోరుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవి సహాయ కార్యదర్శి రమణ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, సిపిఐ నాయకులు నాగభూషణ, సన్న పెద్దన్న, నారాయణ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు..

## మెడిసిన్‌లో మెరిసిన

# చేనేత ఆణి ముత్యం

**తల్లిదండ్రుల కష్టమే ఈ ఫలితం - సిసి హరిదాస్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత రెండవ వృత్తిగా ఉన్న చేనేత వృత్తిలో పోగుపోగు కలిపి మమకారం అనే మగ్గం పై చీరను నేసే చేనేత కుటుంబంలో ఓ ఆణిముత్యం మెరిసింది. తమ తల్లిదండ్రుల కష్టం, చేనేత కులస్థుల సహకారంతో డాక్టరేట్ సంపాదించాడు మోహన్ తేజ్, శ్రీ సత్యసాయిజిల్లా సోమందేపల్లి కి చెందిన చేనేత కులస్థుడు, చౌడేశ్వరి జ్యోతి సంఘం సభ్యుడు బండారు శ్రీనివాసులు సుజాత దంపతుల కుమారుడైన మోహన్ తేజ్ అరుదైన ఘనత సాధించాడు. ఎంతో కష్టతరమైన మెడిసిన్ సీటు సాధించడమే కాక, డాక్టరేట్ సంపాదించాడు. మంగళవారం కర్నులులో డాక్టరేట్ కాన్వకేషన్ అందుకున్న మోహన్ తేజ్ కు సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షుడు సిసి హరిదాస్ సంఘ సభ్యులు, చేనేత కులస్థులు అభినందించారు. ఈ సందర్భంగా సిసి హరిదాస్ మాట్లాడుతు చేనేత పరిశ్రమలో ఎన్నో వేల కుటుంబాలు బ్రతుకుతున్నాయని, ప్రతి చేనేత కులస్థుడు తమ పిల్లల బంగారు భవిషత్తు కోసం అహర్నిసలు కష్టపడుతున్నారని, అలా కష్టపడి తమ బిడ్డల బంగారు భవిత కోసం పాటు పడుతున్న బండారు శ్రీనివాసులు సుజాతల కుమారుడు మోహన్ తేజ్ డాక్టరేట్ సంపాదించడం గొప్ప విషయమని, ఆ తల్లిదండ్రుల కష్టాన్ని, వారి సహకారానికి ఈ డాక్టరేట్ పెద్ద అవార్డు లాంటిదన్నారు. రెక్క ఆడితే గాని డొక్క ఆడని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని, ఐతే ఏ కష్టమున్న సరే తమ బిడ్డలకు మంచి దారి చూపాలని పాటు పడే ప్రతి తల్లీదండ్రుల పిల్లల ఉన్నత స్థానాలకు వెళ్ళాళని, చేనేత కులానికి చెందిన మోహన్ తేజ్ డాక్టరేట్ సాధించడం సోమందేపల్లి మండలానికి, చేనేత కులానికి, తొగటవీర క్షత్రీయ సంఘం కు గర్వకారణమన్నారు. సిసి హరిదాస్, అదే విధంగా మోహన్ తేజ్ కు తొగటవీర క్షత్రీయ సంఘం, జ్యోతి సంఘం, చౌడేశ్వరీ దేవాలయ కమిటి సభ్యులు, చేనేత కులస్థులు అభినందనలు తెలిపారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న డా కే ఉదయశ్రీ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని మేకలపల్లి గ్రామానికి చెందిన కె ఉదయ్ శ్రీ కర్నూల్ మెడికల్ కాలేజీ నందు ఎంబీబీఎస్ డాక్టర్ కోర్స్ ను పూర్తి చేసుకొని డాక్టరేట్ పట్టా అందుకున్న ఆనందపురం గ్రామా నివాసి సోమందేపల్లి టీడీపీ మండల కన్వీనర్ కురుబ సిద్దలింగప్ప, కురుబ జయంతి దపంతుల కుమార్తె డా కె ఉదయశ్రీ 10వ తరగతి వరకు శ్రీచైతన్య అనంతపురం పట్టణం నందు చదివి, తరువాత ఇంటర్మీడియెట్ విజయవాడ శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, ఎంబీబీఎస్ కర్నూల్ మెడికల్ కాలేజీ నందు మెడిసిన్ పూర్తిచేసుకొని నేడు డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భముగా పలువురు టీడీపీ నాయకులు, కూటమి నాయకులు డాక్టర్ కే ఉదయ్ శ్రీ కి అభినందనలు తెలియజేస్తున్నారు. తల్లిదండ్రులు తమ కుమార్తె డాక్టరేట్ పొందడం చాలా ఆనందదాయకమని సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వ్యక్తపరిచారు.

## మామిడి తోటలో బోరన్ లోపముకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మామిడి తోటలో బోరన్ లోపంకు తీసుకో జాగ్రత్తలను ఉద్యాన శాఖ అధికారి కృష్ణ తేజ రైతులకు వివరించారు అనంతరం మాట్లాడుతూ మామిడిలో బోరాన్ లోపం ఉన్న తోటల్లో పూత బాగా వచ్చి ఫలాదీకరణ సరిగ్గా జరగకపోవడం వలన పిందె కట్టు సరిగ్గా ఉండదు కనుక బోరాన్ లోపాన్ని సవరించడానికి, పిందెకట్టుపెంచడానికి మొగ్గలు బైటకు రాక ముందు బోరాక్స్ పౌడర్ 2 గ్రా. లీటర్ నీటితో కలిపి పిచికారీ చేయాలి. అలాగే కొత్త చిగురు వచ్చేటప్పుడు మరియు మొగ్గలు పెరుగుదశలో ఉన్నపుడు 1.5 - 2 గ్రా. జింకు సల్ఫేట్ మరియు 1.25 గ్రా. బోరాన్ (20%) లీటర్ నీటికి కలిపి చెట్లు బాగా తడిచ్చేటట్లు పిచికారీ చేయాలి. తేనెమంచు పురుగు మరియు తామర పురుగు నివారణకు మామిడి చెట్టు పూ మొగ్గ దశలో ఉన్నపుడు 0.3 మి. ల్లి. ఇమిడాక్లోప్రిడ్ లేదా 1.5 గ్రా. ఏసీఫేట్ మరియు 1 మి. లి. డైఫెనకొనాజోల్ లేదా 2.5 గ్రా. మ్యాంకోజెబ్ లీటరు నీటికు కలిపి పిచికారీ చేయాలి. పచ్చి పూత దశలో బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకము 3 గ్రా. లేక ట్రెడిమర్ఫ్ లేదా డైనోకాప్ 1 మి. లి. లేదా హేక్సకొనాజోల్ 2 మి. లి లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఫెరామోన్ మరియు లైట్ ట్రాప్స్ ఉపయోగించడం వలన రాత్రి సమయం ట్రాప్ లో ఉన్న ప్రకాశం, వేడి వలన రాత్రి సమయం లో ఫ్రూట్ ఫ్లై వంటి వాటిని ఆకర్శించి వాటి ఉధృతిని తగ్గిస్తాయి. పైన తెలిపిన విదంగా జాగ్రత్తలు పాటిస్తూ మామిడి పంటను కాపాడుకోవాలిసింది రైతులకు సూచించారు.

## బేడ బుడగ జంగం కులం వారికీ ఎస్సీ సర్టిఫికెట్ మంజూరు చేయాలి

**సాకే వినయ్ కుమార్ బిఎస్పి ఇంచార్జి ధర్మవరం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎస్సిలో ఉప కులమైన బెడ బుడగ జంగం అనే కులానికి అంధ్రప్రదేశ్ లో ఇంతవరకు కుల సర్టిఫికెట్ ఇవ్వలేదని వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతూ ధర్మవరం బీఎస్పీ పార్టీ ఇన్చార్జ్ శాఖ వినయ్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం లో నివసిస్తున్న బెడ బుడగ జంగం ప్రజలను ఏపీ ఎంఆర్ఎఫ్, వడ్డెర సంఘం బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కలిసి కుల సర్టిఫికెట్ కోసం వారు చేయబోయే పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాల గడిచినప్పటికీ ఇంకా కుల సర్టిఫికెట్ లేదని విషయం చాలా విచారకరమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీరిని గుర్తించి వెంటనే బేడ బుడగ జంగం కుల సర్టిఫికెట్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. 2012 వరకు కూడా ఈ కుల సర్టిఫికెట్లు ప్రభుత్వం మంజూరు చేయడం మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. 2013 ఆ సమయంలో ఈ కులం అనేదే ఆంధ్రప్రదేశ్ లేదని రాష్ట్రప్రభుత్వం ఈ కుల సర్టిఫికెట్లు రద్దు చేయడం జరిగిందన్నారు. కాబట్టి ఇప్పుడు వీళ్ళు ఉన్నారు అని, వీళ్ళని గుర్తించి జారీ చేయాలి అని డిమాండ్ చేశారు. చేయలేదంటే రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ ముట్టడి చేపడతామని వారు డిమాండ్ చేశారు. అలాగే అక్కడున్నా ప్రజలు వారు పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే తరం మా లాగా ఉండకూడదని ప్రభుత్వం వాళ్లపై దయ తలిచి క్యాస్ట్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని వారు తెలిపారు.

## ప్రతి మహిళ విద్యావంతురాలు కావాలి..

**ఆర్డిటి ఎటిఎల్ పద్మావతి**



రామగిరి మేజర్ న్యూస్: ప్రతి మహిళ చైతన్యవంతురాలు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. ప్రతి మహిళ విద్యావ ంతురాలు అయితే కుటుంబం అన్ని రంగాలుగా అభివృద్ధి చెందుతుందని మామిళ్ళపల్లి ఏరియా ఆర్ డి టి ఏటిఎల్ పద్మావతి పేర్కొన్నారు. గురువారం కనగానపల్లి మండలంలోని ముత్తవ కుంట్ల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆర్డిటి వ్యవస్థాపకులు ఫెర్రర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సమాజంలో మహిళల పాత్ర గురించి, బాల్యవివాహాల వలన జరిగే నష్టాలను గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చేయొద్దండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఈ సందర్భంగా ఆర్డిటి ఏటిఎల్ పద్మావతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి ఓ రామకృష్ణ ,మహిళా పోలీసు సుధా ,డిజిటల్ అసిస్టెంట్ మురారి ,గ్రామస్తులు, ఆర్డిటి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి గ్రీవెన్స్ పోర్టల్ కు బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సమస్య పై ఫిర్యాదు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కొద్ది రోజుల క్రితం వరకు గోరంట్లలో వున్నా రెండు బిఎస్ఎన్ఎల్ టవర్లలో ఒకటి మూసివేయడం వలన గోరంట్ల పట్టణ ప్రజలు తీవ్రమైన నెట్‌వర్క్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒక నెలకు పైగా సమస్య కొనసాగుతున్నప్పటికీ, బిఎస్ఎన్ఎల్ ఎటువంటి ప్రత్యామ్నాయ పరిష్కారాన్ని చూపించకపోవడంతో గోరంట్ల పట్టణానికి చెందిన గంధం శ్రీధర్ అనే వ్యక్తి ఈ సమస్య పరిస్కారం కోసం నేరుగా ప్రధానమంత్రి గ్రీవెన్స్ పోర్టల్ నందు గోరంట్ల బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సమస్య పై ఫిర్యాదు చేయడం జరిగినది. గోరంట్ల పట్టణంలో గతంలో రెండు బిఎస్ఎన్ఎల్ టవర్ సైట్‌లు ఉండేవి. అందులో ఒక టవర్ పట్టణంలోని సగం ప్రాంతాన్ని కవర్ చేసేది. రెండవ టవర్ సగం పట్టణం కవర్ చేసేది. అయితే, ఒక నెల క్రితం, రెండవ టవర్ మూసివేయబడింది. అప్పటి నుండి పట్టణ జనాభాలో సగం మంది తీవ్రమైన సిగ్నల్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీని వలన మొబైల్ కాల్స్ మరియు డేటా సేవలలో తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. గత సంవత్సర కాలం నుండి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ మెరుగుపరడటంతో పట్టణంలో చాలామంది ఇతర నెట్వర్క్ ల నుండి బిఎస్ఎన్ఎల్ కి పోర్ట్ అవ్వడం జరిగినది. మా పట్టణంలో సరైన నెట్‌వర్క్ కవరేజీని పునరుద్ధరించడానికి తగు చర్యలు తీసుకోవాలని రెండవ టవర్‌ను పునరుద్ధరించడం లేదా ప్రత్యామ్నాయ పరిష్కారాన్ని చూపాలని ఫిర్యాదు చేయడమైనది.

## సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన జయరాం రెడ్డి దంపతులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ నందు సజ్జల రామకృష్ణ రెడ్డి ని రాయదుర్గం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు మరియు రాయదుర్గం మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్, కలేకుర్తి ఉషరాణి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కలేకుర్తి, జయరాం రెడ్డి దంపతులు గురువారం సజ్జల రామకృష్ణ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి సేల్బా కప్పి బొకేతో సన్మానించారు. రాయదుర్గం నియోజకవర్గం పార్టీ స్థితిగతులపై క్లుప్తంగా మాట్లాడారు.

## బెయిల్‌కు ఎక్కువ... జైలుకు తక్కువ

### : జనసేన మండల కన్వీనర్ సుధీర్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో పాత్రికేయులు జగన్ రెడ్డితో పవన్ కళ్యాణ్ వైఎస్ఆర్సిపి పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం కుదరదు అన్న విషయంపై మీ స్పందన ఏమిటి అని అడగగా జగన్మోహన్ రెడ్డి వ్యంగంగా చెప్పిన సమాధానం పవన్ కళ్యాణ్ కార్పొరేటర్ ఎక్కువ ఎమ్మెల్యేకి తక్కువ అని చేసిన విమర్శ జనసేన పార్టీ నాయకులలో బాధను కలగజేసిందని కన్వీనర్ సుధీర్ పేర్కొన్నారు. అనంతరం మాట్లాడుతూ 2019లో జగన్ గెలిచిన తర్వాత అసెంబ్లీలో టిడిపి పార్టీకి 23 సీట్లు ఉండగా టిడిపి నుండి ఒక ఐదో ఆరో సీట్లు వైసిపి లాక్కుంటే టిడిపి పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా ఉండదు అని అసెంబ్లీ సాక్షిగా జగన్ చేసిన వ్యాఖ్యలు నిజమైనప్పుడు ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు జగన్ 2024 ఎన్నికలలో జగన్ కు కేవలం 11 సీట్లకు పరిమితం చేశారు. ఆరోజున 18 సీట్లు లేకుంటే ప్రతిపక్ష హోదా రాదు అన్న మీరు ఈరోజు 11 సీట్లకే ప్రతిపక్ష హోదా అడగడం సిగ్గుచేటు అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి బెయిల్ కు ఎక్కువ జైలుకు తక్కువ అని సంబోధించారు. పవన్ కళ్యాణ్ స్థాయి మర్చిపోయి దిగజారుడు మాటలు మాట్లాడొద్దు జగన్ అంటూ పవన్ కళ్యాణ్ స్థాయి దేశం గర్వించదగ్గ స్థాయి అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 ఎన్నికలలో పవన్ కళ్యాణ్ 21 సీట్లలో పోటీ చేసి 21 సీట్లలో అత్యధికంగా మెజారిటీ సాధించి భారత దేశంలోనే మొట్టమొదటి 100% స్ట్రైక్ రేట్ ఉన్న పార్టీ ఒక్క జనసేన పార్టీ అని జగన్ తెలుసుకోవాలి అని పవన్ కళ్యాణ్ స్థాయిని హోదాని గుర్తించి మీరు మీ పార్టీ నాయకులు సరైన విధంగా గౌరవం ఇవ్వాలని తెలియజేశారు, వైఎస్ఆర్సిపి వ్యవహార శైలి మార్చుకోవాలని మీడియ ముఖంగా తెలియజేశారు.

## జిల్లా కేంద్రంగా బిజెపి అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి తరలి రండి

### జిల్లా మహిళా మోర్చా ఇంచార్జ్ దగ్గుపాటి సౌభాగ్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో నేడు (శుక్రవారం) జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి జిల్లా వ్యాప్తంగా మహిళా మోర్చా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి రావాలని మహిళా మోర్చా జిల్లా ఇన్చార్జ్ దగ్గుపాటి సౌభాగ్య పిలుపునిచ్చారు. గురువారం మహిళా మోర్చా జిల్లా ఇన్చార్జి దగ్గుపాటి సౌభాగ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం వివరాలు వెల్లడించారు. నేడు అనంతపురం బిజెపి కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గీతామాధురి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి మహిళా మోర్చా అధ్యక్షులు, ఏపీ మహిళా ఉపాధ్యక్షులు, మండల మహిళా మోర్చా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనంత కుమారి, జిల్లాకు ఇన్చార్జ్ కృష్ణవేణి పాల్గొంటున్నట్లు తెలిపారు. బిజెపి మహిళా మోర్చా విభాగం నుంచి శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి సమావేశాన్ని దిగ్విజయం చేయాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

## కులాంతర వివాహాలు చేసుకున్న జంటల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కులాంతర వివాహాలు చేసుకుంటున్న జంటల కోసం ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో ఇటీవల కాలంలో ఎస్సీ ,ఎస్టీలు, బీసీలు ఇతర కులాల వారిని లేదా ప్రేమిస్తే, తల్లిదండ్రులు బంధువులు, ప్రేమించిన వారిని హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని, జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. జిల్లాల ఇటీవలే గుంతకల్లు మండలం లో వేరే కులం అబ్బాయిని తండ్రే కూతుర్ని పెట్రోల్ పోసి నిప్పు అంటించి చంపడం దారుణం అన్నారు. దారుణమైన చర్య ఇలాంటివి పరువు హత్యలు దేశంలో రాష్ట్రంలో. ఇటీవల కాలంలో కులాంతర హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి. మనసుల మాన ప్రాణాలను కులం పేరుతో నిర్ధాక్షణంగా హత్యలు చేస్తున్నారన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వము రక్షణ కల్పించి, భద్రత కల్పించాలని ,



ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేపీ నారాయణస్వామి , జిల్లాఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నెరమెట్ల ఎల్లన్న, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేష్ , ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి, నాయకులు యువజన నాయకులు బాణా శీన, శాంత కుమార్, దళిత నాయకులు చిరోళ్ళ రామాంజనేయులు,అజయ్ కుమార్, స్విపల్ వర్కర్స్ అసోసియేషన్ ,ఎస్సీ, ఎస్టీ ఫోరం రాష్ట్ర నాయకులు ఈశ్వరయ్య, రామచంద్ర. తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలకు భద్రత కల్పించడమే ధ్యేయం

### గ్రామస్తుల చొరవతో సీసీ కెమెరాలు ఏర్పాటు

### కూడేరు సీఐ రాజు

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో గురువారం కూడేరు అప్ గ్రేడ్ సీఐ రాజు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతోనే సీసీ కెమరాలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. గ్రామంలో జూదం, పేకాట ఇతర అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. గ్రామాల్లో పేకాట, కోడి పందాలు, మత్తు పదార్థాలు వాడడం వంటి విషయాల మీద ఓ కన్నేసి ఉంచుతామని ఆయన హెచ్చరించారు. గంజాయి పదార్థాలను యువకులు వాడడం, ఆడపిల్లలపైన అఘాత్యాలకి పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో మద్యం సేవించి మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే " కఠిన చర్యలు తీసుకుంటాము " నంటూ అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెనకచర్ల ఎర్రి స్వామి, జిలాన్, కురుబ రమేష్, జాన్, అంకె నారాయణస్వామి, పెద్దన్న, లక్ష్మీనారాయణ, వీ ఆర్ ఏ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## బెలుగుప్పలో పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎస్టీ కార్పొరేషన్ (ట్రికర్) నిధులతో, సెర్ప్ డి ఆర్ డి ఏ, మరియు పశుసంవర్ధక శాఖ శాస్త్రీయ సహకారంతో గురువారం బెలుగుప్ప మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు బెలుగుప్ప మండల కేంద్రంలో రవితేజ మండల సమాఖ్య కార్యాలయము నందు లబ్ధిదారులకు కోళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జిపి వెంకటస్వామి మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున లబ్ధిదారులకు కోళ్ళు, కోళ్ల దాణ మరియు మెడికల్ పంపిణీ చేశారు.

ఒక లబ్ధిదారునికి 11పెట్టెలు, 5పుంజులు సుమారు ఒక కేజీ బరువు వచ్చే కోళ్లను సప్లై చేయడం జరిగింది. ఎండాకాలంలో ఎండ తాకిడికి గురి కాకుండా చల్లని ప్రదేశాల్లో ఉంచాలని అవసరమైన మందులు వాడాలని లబ్ధిదారులకు సూచించారు. లబ్ధిదారులకు కోళ్ల పెంపకం గురించి డాక్టర్ ఉపేంద్ర, సహాయ సంచాలకుల వారు అవగాహన కల్పించారు. మండలం మొత్తం 27 యూనిట్లు సప్లై చేయడం జరిగింది. మొత్తం యూనిట్ ధర రూ.6000లు, లబ్ధిదారుని వాటా రూ.2400లు ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రూ.3,600లు ఒక్కొక్క లబ్ధిదారునికి 30 కేజీల కోళ్ల దాణ మరియు ఒక మెడికల్ కిట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లక్ష్మీబాయి, పశువైద్యాధికారి డాక్టర్ రమేష్, ఏపీఎం సురేఖ, వీ యల్ ఓ రంగారెడ్డి, సీసీలు, పశుసంవర్ధక సహాయకులు ఎర్రి స్వామి, పి మారుతి, కే మారుతి, చంద్రశేఖర్, సుదర్శన్, సుధాకర్ నాయక్, విజయ్ కుమార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నింబగల్లులో బాల్య వివాహాలు, టీనేజి గర్భంపై అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, నిర్దేశిత వయసు లోపు పెళ్లిళ్లు చేస్తే వాటిని బాల్య వివాహాలుగా పరిగణించి అలాంటి వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఆరోగ్య విద్యా బోధకులు యు వెంకట రమణ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పివి అనికేత్ ఆధ్వర్యంలో హెల్త్ ఎడ్యుకేటర్ యు వెంకటరమణ నింబగల్లులో బాల్య వివాహాలు, టీనేజీ గర్భం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాలు, బాల్య వివాహ నిరోధక చట్టం, టీనేజీ గర్భం వలన జరిగే నష్టాలు, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం ( 1994 ) పట్ల గ్రామస్తులకు దిశా నిర్దేశం చేశారు. టీనేజ్ గర్భం వలన రక్తహీనతకు గురి కావడమే కాకుండా అధిక రక్త పీడనం, సంక్లిష్ట కాన్పుకు దారితీస్తుందని గుర్తు చేశారు. దీంతో మాత శిశు మరణాలు జరిగే అవకాశం ఉంటుందని సూచించారు. అదేవిధంగా ఆడ, మగ ఇద్దరు సమానమే అన్న భావన ప్రతి తల్లిదండ్రి కలిగి ఉండాలని గుర్తు చేశారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటే అలాంటి వారు



శిక్షార్హులని, అలాంటివి చేసుకున్నా, ప్రోత్సహించినా శిక్షతోపాటు జరిమానా తప్పదని హెచ్చరించారు. చిన్న వయసులో వివాహం చేసుకోవడం వలన అనేక రకాలైన అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని గుర్తు చేశారు. ఆడపిల్లలు చదువుపై దృష్టి సారించాలని, దీంతో తల్లిదండ్రులు పెళ్లిళ్లు తొందరగా చేసే అవకాశం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగరత్నమ్మ, ఆరో గ్య సహాయకులు ఎం ప్రసాదరావు, ఏఎన్ఎం నాగమ్మ, ఎం ఎల్ హెచ్ పి మౌ నిక, ఆశా కార్యకర్తలు ఉమాదేవి, శాంతి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

### విశ్వవిద్యాలయాల్లో

# కామన్ పీజీ ఎంట్రెన్స్ టెస్ట్ రద్దు చేయాలి

**పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు**




**హిందూపురం మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో కామన్ పీజీ ఎంట్రెన్స్ పరీక్షను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక హిందూపురం ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పీజీ చదువుతున్న విద్యార్థులకు కామన్ పీజీ ఎంట్రెన్స్ ప్రవేశ పరీక్షను రద్దు చేసి ఏ యూనివర్సిటీకి సంబంధించిన ప్రవేశ పరీక్ష ఆ యూనివర్సిటీ నిర్వహించే విధంగా చూడాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పీజీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ తీసుకోవడం వల్ల విశ్వ విద్యాలయాల్లో కిటకిట లాడుతున్న విద్యార్థుల నుండి నేడు విద్యార్థులు లేక డిపార్ట్మెంట్లు మూసివేసే స్థితికి తీసుకువచ్చింది అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భంలో యువ గలం పాదయాత్ర చేస్తున్న సందర్భంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ రద్దు చేస్తాం జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం వల్ల విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన విశ్వవిద్యాలయాలలో చేరలేక ఇక్కడ ఉన్న విద్యార్థులు వేరే జిల్లాలో సీటు వస్తే అక్కడకు పోలేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 77 తీసుకురావడం వల్ల కేవలం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ పథకం వర్తింపజేస్తుందని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఫీజు రీమార్స్మెంట్ పథకం వర్తింపదని గత ప్రభుత్వం తీసుకువస్తే మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 హామీని రద్దు చేస్తామని ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీను అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచిన ఇంతవరకు అమలు చేయలేదని మండిపడ్డారు. డిగ్రీ ఆన్లైన్ విద్యా విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్లో ప్రవేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ప్రదేశాల వల్ల విద్యార్థులు తమ కు ఇష్టం వచ్చిన కళాశాలలో చేరలేక ఉన్నత విద్యాశాఖ వారు కేటాయించిన కళాశాలలో చేరాలని తెలియజేయడంతో విద్యార్థులకు ఇష్టం లేక కళాశాలకు వెళ్లలేక మానివేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కళాశాలలు విశ్వవిద్యాలయాలు విద్యార్థులు లేక భవిష్యత్తులో మూసివేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలను గుర్తించి పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు.పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ రద్దు చేయాలని పేర్కొన్నారు. డిగ్రీ ఆన్లైన్ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, నియోజకవర్గ కోశాధికారి పవన్, పట్టణ కార్యదర్శి గోపి, నాయకులు జహీద్,నూర్, భాను ప్రకాష్,అమీన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన పూర్వ విద్యార్థులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న 40మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ గురువారం అందించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయుడు పాతిరెడ్డి మాట్లాడుతూ ఇదే పాఠశాలలో మేము గతంలో ఎటువంటి వసతులు లేకుండా చదివి ఉన్నత స్థాయికి ఎదిగామని, విద్యార్థులకు ప్రభుత్వము మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అన్ని వసతులు కల్పిస్తున్నారని, విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉద్యోగాలలో మరియు అన్ని రంగాలలో స్థిరపడాలని తెలిపారు. 2024-25 సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 500 కన్నా ఎక్కువ మార్కులు ఎంతమంది తెచ్చుకున్నా వారందరికీ బహుమతిగా 2000 రూపాయలు ఇస్తామని ఈ కార్యక్రమంలో తెలిపారు. అలాగే పాఠశాల అభివృద్ధికి మా మిత్ర బృందం ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఆర్థిక నిధులు జి పాతిరెడ్డి టీచర్, చంద్రశేఖర్ సర్కిల్ ఇన్స్పెక్టర్, రామాంజనేయులు పంచాయతీ సెక్రెటరీ, వనం సతీష్ పూర్వ ప్రధానోపాధ్యాయుని కుమారుడు, ప్రైవేట్ కరస్పాండెంట్ఎం నాగరాజు, ఎస్ రామకృష్ణ టీచర్ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. కృష్ణప్ప, ఉపాధ్యాయులు శివప్రసాద్, ఇతర ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు ఆర్ నాగరాజు, సి రాము, కె పరమేశ్వరప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్ కోర్సులు ప్రారంభించిన ఎంఈఓ




**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలికల పాఠశాల నందులో గురువారం ఎంఈఓ చిన్నకృష్ణ , ప్రధాన ఉపాధ్యాయులు వెంకటచలమయ్య లు ఆత్మ రక్షణ విద్య ప్రారంభించారు. కలెక్టర్, డీఈఓ, సర్వ శిక్ష అభియాన్ వారి ఆదేశాల మేరకు ఆత్మ రక్షణ విద్య ప్రారంభించినట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు, యువతులు, బాలిక లపై లైంగిక వేధింపు లు పెరిగిననేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు కరాటే శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయిం చింది. ఏదైన విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు బాలికలు తమను తాము రక్షించుకునేం దుకు ఆత్మరక్షణ విద్యలో నైపుణ్యం అవసరమని గుర్తించిన విద్యాశాఖ ఈ దిశగా అడుగేసిం దన్నారు. తాజాగా సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది.బాలికలు అత్యధికంగా ఉన్న పాఠశాలలకు ప్రాధాన్యంకల్పించారు. త్వరలో తర్ఫీదు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 7,10నుంచి తరగతి చదివే బాలికలు కరాటే విద్య నేర్చుకునే అవకాశం లభించనుంది.ఆత్మవిశ్వాసం పెరిగేలా..బాలికలకు కరాటేలో శిక్షణ ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం తల్లిదండ్రులకు ఊరట కలిగించేదే. విద్యార్థినుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయనడంలో సందేహం లేదు.యుద్ధ విద్యలైన కుంగ్ఫూ, కరాటే, జూడో వంటివి నేర్పించనున్నారు. ముగిశాక గంట పాటు నేర్పించాలని నిర్ణయించారు. వారంలో మూడు తరగతులు నిర్వహించేలా సన్నాహాలు చేస్తున్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ షేక్షావలి పి.ఈ.టీ లుఎం శంకర్నాయక్, టీ. యశోద సి. సుజాత, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ కు సన్మానం



**తలుపుల, మేజర్ న్యూస్ :** తలుపుల పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గుర్రప్ప కు ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన ఈఎస్ఐ గుర్రప్పను స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎద్దుల రాముడు, కిట్టు లు పూలమాలలు వేసి, దృశ్యాలు కప్పి సన్మానించారు. హెడ్ కానిస్టేబుల్ గా ఉంటూ మళ్లీ తలుపుల ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన గుర్రప్ప సేవలు అమోఘమని కొనియాడారు. ఏఎస్ఐ విధి నిర్వహణలో సూటిగా ఉంటూ .. ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేలా ఆయన చేస్తున్న కృషి అమోఘ మని ఎద్దుల రాముడు కొనియాడారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ ఈశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

## వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం.

**- జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ రమాదేవి.**



**మడకశిర, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025బి2026 విద్యాసంవత్సరానికి జూనియర్ ఇంటర్మీడి యట్ (ఇంగ్లీష్ మాధ్యమం) ప్రవేశానికి బాలబాలికలు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ రమాదేవి గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. . ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 15వ తేదీ లోపల ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. .. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సత్యసాయి జిల్లాలో బాలికలకు టేకులోడు, గుడిబండ , బాలురకు లేపాక్షి, గుండుమల కళాశాలలు కలవని ఆమె తెలిపారు.

## కమ్యూనిస్టు నాయకుడు వెంకట శేఖర్ అనారోగ్యంతో మృతి



**పుట్లూరు, మేజర్ న్యూస్ :** పుట్లూరు మండలంలో సిపి ఎం పార్టీ గతంలో పని చేసిన కామ్రేడ్ వల్లెపు వెంకట శేఖర్ అనారో గ్యంతో మృతి చెందా డు.ఆయన భౌతికకాయానికి సిపియం పార్టీ నాయకులు నివాలర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సూరి, మండల కమిటీ సభ్యులు పెద్దయ్య,భాస్కర్ రెడ్డి, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు. **వెంకటశేఖర్ మృతికి ఘన నివాళి...** అనారోగ్యంతో మృతి చెందిన కామ్రేడ్ వల్లెపు వెంకట శేఖర్ భౌతికకాయానికి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నివాలర్పించినట్లు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు తెలియజేశారు. ఆయన మృతి కమ్యూనిస్టు పార్టీలకు తీరనీ లోటని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాలగుర్రయ్య, పూలరంగడు, నాగ సుబ్బ రాయుడు,రంగడు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎంటీ గ్రేడ్ లెజెండర్ పరిచయం చేసిన టొయోటా



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అధిక పనితీరు, సాహసోపేతమైన, స్టైలిష్ ఎస్యువి లకు పెరుగుతున్న డిమాండ్ను తీర్చటానికి, టొయోటా కిర్లోస్కర్ మోటర్ టొయోటా లెజెండర్ యొక్క మాన్యువల్ ట్రాన్స్మిషన్ వేరియంట్ను ప్రవేశపెట్టింది. థ్రిల్ కోరుకునే డ్రైవింగ్ ప్రేమికుల కోసం రూపొందించ బడిన ఈ కొత్త వేరియంట్, శక్తి, లగ్జరీ అత్యాధునిక సాంకేతికత యొక్క పరిపూర్ణ సమ్మేళనాన్ని అందిస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## వేసవి ఆరంభానికి మునుపే విద్యుత్ కోతలు

**ఇబ్బందులలో వినియోగదారులు**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్న స్థానిక విద్యుత్ సిబ్బంది నిర్వాకం కారణంగా వేసవి ఆరంభం కాక మునుపే అప్రకటిత విద్యుత్ కోతలతో వోల్టేజి కారణంగా రైతులు, వినియోగదారుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. గత వారం రోజులుగా మండలం లో నెలకొన్న లోవోల్టే జ్, అప్రకటిత విద్యుత్ కోతల వలన చిరు వ్యాపారులు, చేతివృ త్తుదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నిరంతర విద్యుత్ సరఫరా, సక్రమంగా నిర్వహించడం, విద్యుత్ కోతలకు తావు లేకుండా తగు చర్యలు తీసు కొనడం, వినియోదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడం, రానున్న వేసవిలో ప్రజల అవసరాలను గుర్తించి తగు చర్యలు పర్యవేక్షించాల్సిన ఏఈ గా సుమారు 15 రోజుల క్రితం బదిలీపై వచ్చిన నాగభూషణ్ నాయక్, కదిరి ఏడి వరప్రసాద్ రెడ్డి సెలవులపై వెళ్లడం జరిగిందన్నారు. వారి బదులు ఇతరులను నియమించకపోవడంతో పర్యవేక్షణలో పించి ఈ సమస్యలు తల ఎత్తుతున్నాయన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి సంబంధిత అధికారులను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో



**కదిరిరూరల్, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణ సమీపంలోని ఎర్రదొడ్డి గంగమ్మ మోరి వద్దనున్న బ్లూ మూన్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఆర్ డి ఓ ఎన్ వి ఎస్ శర్మ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలపై ఇబ్బంది ప్రశ్నించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, మాస్ కాపీయింగ్ కు పాల్పడితే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.



## రైతుల పండ్లతోటలు సందర్శించిన కొలంబియా దేశస్థులు డానియల్.

**- ఆర్డిటీ ఎఎఫ్ ఎకలాజీ ఫీల్డ్ సూపర్ వైజర్ రమేష్.**

**రొళ్ల, మేజర్ న్యూస్ :** ఆర్ డిటీ ఏఎఫ్ ఎకలాజీ ఆధ్వర్యంలో నియోజకవర్గ రైతులు సాగుచేసిన పండ్లతోటలను కొలంబియా దేశానికి చెందిన అక్వా సంస్థ ప్రతినిధి డానీయల్ సందర్శించిన్నట్లు ఆర్డిటీ ఎకలాజీ ఫీల్డ్ సూపర్ వైజర్ రమేష్ తెలిపారు. మండల పరిధిలోని కాకి, టీడీ పల్లి, గిడ్డబొమ్మన పల్లి, పి. బ్యాడగెర,లక్ష్మీపురం, బంద్రేపల్లి, గ్రామాలలో ఆర్డిటీ ఆధ్వర్యం లో పండ్లతోటలను గురువారం విధేశియులు సందర్శించి, పరిశీలిం చడం జరిగిందన్నారు. అనంతరం కొలంబియాకు చెందిన డానీల్ రైతులతో మాట్లాడుతూ, పండ్ల తోటల పెంపకవిధానాన్ని అడిగి తెలుసు కున్నారు..ఈ కార్యక్రమంలో ఆక్వా సంస్థ ప్రతినిధి రాజగోపాల్, ఎనంరైటర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని విద్యార్థినికి గాయాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని నేషనల్ పార్క్ సమీపంలో జాతీయ రహదరిపై ద్విచక్ర కారు వేగంగా వచ్చి ఢీకొన దంతో ఇంటర్మీడియట్ తొలి సంవత్సరం చదువుతున్న వైష్ణవి అనే విద్యార్థినికి గాయాలయ్యాయి. నగరానికి చెందిన వైష్ణవి అనే విద్యార్థి నగర శివారులోని అక్షర పాఠశాలలో ఇంటర్మీడియట్ తొలి సంవత్సరం పరీక్ష రాసేందుకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా వెనుక వైపు నుంచి వచ్చిన కారు ఏపీ 02 సిహెచ్ 9805 ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. తీవ్రంగా గాయపడిన విద్యార్థినిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీలు అందరూ మేల్కొండి

**- మార్చి 12 న చలో ఢిల్లీ కి తరలిరండి**

**-రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షుడు పిలుపు**



**హిందూపురం మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఉన్న బీసీ లందరూ మేల్కొని ఐక్యమత్యం గా మన అభివృద్ధి కోసం చైతన్య వంతులై ఈనెల 12, 13 తేదీలలో న్యూఢిల్లీలో జరుగు ఓబీసీ మేధావుల సదస్సుకు తరలి రావాలని రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షుడు కురుబ వెంకట చలపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు పై బడినప్పటికీ బీసీలు గా పిలువబడే పలు కులాల వారు విద్య వైద్య ఉద్యోగ రాజకీయ తదితర రంగాలలో వెనక బడ్డారన్నారు. ఇప్పటికైనా మన బీసీ పిల్లల భావితరాల కోసం మనమందరం మేల్కొని మన హక్కుల కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దక్షిణ భారతదేశ ఓ బి సి సంక్షేమ సంఘం.రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సంయుక్తంగా మార్చి 12, 13 తేదీలలో న్యూఢిల్లీ లో ఓబిసి డిమాండ్స్ పై బీసీల మేధావుల సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని.ఈ సదస్సులో బీసీల సంక్షేమం,అభివృద్ధి తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు.పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి,బీసీలకు రాజకీయ రంగం లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి,పార్లమెంట్లో మహిళా బిల్లు ప్రవేశపెట్టాలి,బీసీ మహిళ సబ్ కోట కల్పించాలి,జనగణన లో బిసి కుల గణన జరపాలి,కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలి, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలి అనే తదితర డిమాండ్లపై చర్చించి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సంబంధిత కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఎంతో ముఖ్యమైన బీసీ మేధావుల సదస్సుకు ఆయా బీసీ సంఘాల నాయకులు విరివిగా తరలిరావాలని ఆయన కోరారు.

## నిష్పక్ష పాతంగా సామాజిక తనిఖీ జరపాలి మనోహర్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీలు ఎటువంటి అవకతవకలు, అక్రమాలు జరిగిన సామాజిక తనిఖీ కమిటీ సభ్యులు నిర్భయంగా వెలుగులోకి తేవాలని, ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత వారిదేనని గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పథకం తనిఖీ పై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ మనో హర్ పేర్కొన్నారు. వ్యవసాయ పనుల అనంతరం స్థానిక వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించడానికి, పండ్ల తోటల ద్వారా రైతాంగానికి ఆర్థిక ఆదాయం చేకూర్చడానికి, శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టడానికి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాది రూపాయలను ప్రభుత్వం వ్యయం చేస్తుందని, ప్రజల సొమ్ము దుర్వినియోగం అయిన వాటిని వెలుగులోకి తేవాలని, గత ఆర్థిక సంవత్సరంలో మండల వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, నిజా నిజాలను నిగ్గు తేల్చాలని అన్నారు. రికార్డులలో నమోదు అయిన పనులు సక్రమంగా జరిగాయా? పనులు చేయకనే దొంగ బిల్లులు చేసుకు న్నారా? వంటివి నిశితంగా పరిశీలించాలన్నారు. పండ్ల తోటలు పెంపకం ద్వారా మంజూరైన యూనిట్లు సక్రమంగా నిర్వహిస్తున్నారా? లేదా? అని పరిశీలించాలన్నారు. సామాజిక తనిఖీ నిమిత్తం నిర్వహించే గ్రామ



సభలు, తనిఖీల గురించి స్థానిక రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. ఏదేని అవినీతి అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదుల అందిన నిర్భయంగా వాటిని తనిఖీ చేయాలని అన్నారు. ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత సామాజిక తనిఖీ బృందం వారిదే అన్నారు. ఎటువంటి అవినీతి జరిగినా సామాజిక తనిఖీ బృందం వాటిని నిర్భయంగా వెల్లడిం చాలన్నారు. అవినీతికి అక్రమాలకు పాల్పడిన వారిని గుర్తించి వారి నుంచి రికవరీ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్ డి దివాకర్, ఏపీఓ రాఘవరెడ్డి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## పెరటి తోటలు, మిద్దె తోటల పెంపకం పై అవగాహన కల్పించాలి

**రైతు సేవ కేంద్రాల సిబ్బందికి శిక్షణలో అధికారుల సూచన**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో పెరటి తోటలు, మిద్దె తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించాలని రైతు సేవ కేంద్రాల సిబ్బందికి డిఆర్సి, డిడిఏ మద్దిలేటి, వ్యవసాయ శాఖ ఏడిఏ ఎం రవి సూచించారు. గురువారం నగరంలోని కృషి భవన్ లో అనంతపురం వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని రైతు సేవ కేంద్రం సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు,గ్రామ ఉద్యాన సహాయకులు, గ్రామ మల్బరీ సహాయకులు, బహుళార్ధ వ్యవసాయ విస్తరణ అధికారులకు వ్యవసాయ డివిజన్ స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా డిఆర్సి ,డి డి ఏ మద్దిలేటి మాట్లాడుతూ పెరటి తోటల పెంపకం,మిద్దె తోటల పెంప కం కోసం ఇంటిలో ఉన్న చెత్తను కాంపోస్ట్ గా ఎలా మార్చుకోవాలి.ఇంటి పరిసరాల్లోని కాంపోస్టుచెత్తను వేసి కాంపోస్టుగా తయారైన తర్వాత పెరటి తోటల పెంపకం మిద్దె తోటల పెంపకం ఎలా చేపట్టాలని రైతు సేవ కేంద్రం



సిబ్బందికి తెలియజేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.రవి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ , యాప్ నందు ఎలా చేయాలి అని క్లుప్తంగా వివరించారు. ఎఫ్.ఆర్.ఎస్- విశిష్ట గుర్తింపు సంఖ్య ఫార్మర్ రిజిస్టరి ను సమర్ధవంతంగా, త్వరగా,పూర్తిచేయాలని సహాయ సంచాలకులు రైతు సేవ కేంద్రం సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆరు మండలాల వ్యవసాయ అధికారులు,శశికళ, సోమశేఖర్,శ్యాంసుంధరరెడ్డి , సుచరిత ,విజయకుమా ర్,డిఆర్సి ఏడిఏ శైల కుమారి , డి.ఆర్.సి ఏవో రుమానాబేగం ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో గుర్తుతెలియని వృద్ధురాలు మృతి




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుర్తుతెలియని వృద్ధురా లు మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. ఆమె వద్ద లభించిన ఆధార్ కార్డులో ఆమె పేరు కూచీ ఏంగమ్మ గా గుర్తించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో సందర్శకుల వసతి కేంద్ర ంలో అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆమెను గమనించిన స్థానికులు సమాచారాన్ని వైద్యులకు అందించారు. దీంతో వారు పరీక్షించి ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. కుటుంబ సభ్యులు సంబంధించిన ఆధారాలతో వస్తే మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందన్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌ను అభివృద్ధి చేయండి-సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ను అభివృద్ధి చేయాలని సీపీఐ గుంతకల్లు నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ను గురువారం ఆయన సీపీఐ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ... వస్త్ర వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదిగి సెకం డ్ బాంబేగా పిలువబడే పామిడి ఆర్టీసీ బస్టాండ్లో 24 గంటలూ బస్సులు రాకపో కలు సాగించాల్సి ఉందన్నారు. అలాంటిది కేవలం పార్శిల్ కోసం మాత్రమే బస్టాం డ్లోకి బస్సులు రావడం బాధాకరమన్నారు. అలాగే ఎంతో విలువైన ఆర్టీసీ బస్టాం డ్ స్థలాన్ని పరిరక్షించాల్సిన అవసరం అధికారులకు ఎంతైనా ఉందన్నారు. ఆర్టీసీ స్థలం అన్యాక్రాంతమైతే దశల వారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కే రహీం, ఓంకార్, సబిరాబి తదితరులు పాల్గొన్నారు.

## కొండకమర్లలో మెడికల్ క్యాంపు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండలంలోని కొండకమర్ల గ్రామం లో గురువారం శ్రీ సత్య సాయి బాబా.. భక్తులు ఆంజనేయులు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ జబ్బులతో బాధపడుతున్న 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగింది. వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎపిఓ సుధాకర్, సీనా ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ నాయక్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కేశవ, సోము, చెరువు వాండ్లపల్లి గంగాద్రి, వెంకటేష్, భక్తులు పాల్గొన్నారు.

## కాలిపోయిన మామిడి,నేరేడు, టెంకాయ చెట్లు



**నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని వంక మద్ది గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 182 గల పొలంలో ఎన్ పి కుంట గ్రామా నికి చెందిన మేకల చంద్రశేఖర్ అనే రైతు పొలంలో శుక్రవారం గుర్తు తెలియని అగతాయిలు నిప్పు పెట్టడం తో పది టెంకాయ చెట్లు, మామిడి 12, నేరేడు 5, చెట్లు పూర్తిగా అగ్నికి కాలి బూడిదయ్యాయి. రైతు చంద్ర శేఖర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న మామిడి, నేరేడు, టెంకాయ చెట్లు పూర్తిగా అగ్నికి ఆహుతి కాలిపోయాయి వాపోయారు. నిప్పు పెడుతున్న ఆకతాయిలపై అటవీశాఖ అధికారులు చొరవ తీసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు. రూ 20 వేల వరకు నష్టం సంభవించినట్లు రైతు వాపోయాడు. ప్రభుత్వం కాలిపోయిన చెట్లను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

# విధుల్లో నైపుణ్యం మెరుగుపరుచుకుని ప్రజలకు మంచి సేవలు అందించండి

**రాయలసీమ రీజియన్ ఇన్ఛార్జి హెూంగార్డ్స్ కమాండెంట్ యమ్.మహేష్ కుమార్**

**జిల్లా హెూంగార్డ్స్ పరేడ్ తనిఖీ... దర్బార్ నిర్వహించి జిల్లా ఎస్పీ పి.జగదీష్ దృష్టికి తీసికెళ్లి పరిష్కారం చూపుతామని వెల్లడి**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** విధుల్లో నైపుణ్యాలు మెరుగు పరుచుకుని ప్రజలకు మంచి సేవలు అందించాలని రాయలసీమ రీజియన్ ఇన్ఛార్జి హెూంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని హెూంగార్డ్స్ గురువారం పరేడ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమాండెంట్ ముఖ్య అతిథిగా పాల్గొని పరేడ్ తనిఖీ చేశారు. అనంతరం హెూంగార్డ్స్ ను ఉద్దేశించి మాట్లాడారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉండాలని, హెూంగార్డ్స్ ల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుందన్నారు.. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకోవాలని, పలు మెళకువలు సూచించారు. అదేవిధంగా ప్రయాణాలలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ లు రెన్యువల్ అవుతున్నాయా లేదా చూసుకొంటూ ఉండాలని, ఏదైనా సమస్య వస్తే సబ్ డివిజన్ ఇంచార్జ్ ల ద్వారా పరిష్కారం పొందాలని, లేదా ఆర్ఐ కి సమస్యను తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు విధులు మరింత సమర్ధవంతంగా ఎలా నిర్వహించవచ్చో దిశానిర్దేశం చేశారు. అనంతరం దర్బార్ నిర్వహించి హెూంగార్డుల సమస్యలు, సాదక బాధకాలు తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ దృష్టికి తీసికెళ్లి సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మధు, ఆర్ ఎస్ ఐ జాఫర్, తదితరులు మరియు హెూంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల టెక్నాలజీ వినియోగంపై విద్యార్థినుల్లో అవగాహన

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో పాఠశాలల విద్యార్థులకు టెక్నాలజీ వినియోగంపై అవగాహన చేసిన సైబర్ విభాగం పోలీసులు**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా...ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసులు వినియోగిస్తున్న టెక్నాలజీపై విద్యార్థినుల్లో అవగాహన చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పాఠశాలల విద్యార్థులకు సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్ ఆధ్వర్యంలో పోలీసులు అవగాహన కల్పించారు. డ్రోన్స్, సిసికెమేరాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం, డయల్ - 100/112 మరియు సోషల్ మీడియాలో చోటు చేసుకుంటున్న వివిధ సైబర్ నేరాలు గురించి వివరించారు. సైబర్ నేరాలైన డిజిటల్ అరెస్టు/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / క్రిప్టో/ స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్/ ... పార్ట్ టైం జాబ్ / టాస్క్ /జాబ్ ఫ్రాడ్ ... లింక్ / మెసేజీ ఫ్రాడ్... ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై అవగాహన చేశారు. జిల్లాలో ఇటీవల చోటు చేసుకున్న సైబర్ నేరాలతో ప్రజలు మోసపోయిన ఘటనలను మరియు అవగాహన కల్గిఉన్న ప్రజలు బాధితులుగా మిగలకుండా ధైర్యంగా ఎదుర్కొని ఎలా సేఫ్ అయ్యారో ఉదహరించారు.

**మహిళల భద్రత కోసం హెల్ప్‌లైన్ నంబర్లు:**

చైల్డ్ హెల్ప్ లైన్: 1098
ఉమెన్ హెల్ప్ లైన్: 181
పోలీస్ హెల్ప్ లైన్: 100 / 112
సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్: 1930లి
ఈగల్ హెల్ప్ లైన్: 1972

# సచివాలయ ఉద్యోగి ఆత్మహత్య



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని రెవెన్యూ కాలనీలో నివాసం ఉంటున్న ఆరవ సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ విజయలక్ష్మి (28) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించిన స్థానికులు సమాచారాన్ని మూడవ పట్టణ పోలీసులకు అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న వారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పోలీస్ విధుల పై విద్యార్థులకు అవగాహన

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు మహిళ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం రెయిన్బో స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ విధులపై ఎస్ ఎం మల్లికార్జున్ రెడ్డి అవగాహన కల్పించారు. విధుల్లో భాగంగా మహిళ ఫిర్యాదు విభాగం, రిసెప్షన్ సెంటర్, లాకప్, పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణ, విహెచ్ ఎఫ్ సెట్, 100,112, మహిళా చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# జూనియర్ న్యాయవాదులకు రూ. 10వేలు స్టైఫండ్ ఇవ్వాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

జూనియర్ న్యాయావాదులకు ప్రభుత్వం రూ. 10, వేలు చొప్పున స్టైపండ్ ఇవ్వాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్ యూ) జిల్లా అద్యక్ష,కార్యదర్శులు వీరమసప్ప,యం.సతీష్ డిమాండ్ చేశారు. గురువారం వారు కోర్టు ఆవరణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరము రాష్ట వ్యాపంగా వేల సంఖ్యలో న్యాయ విద్యాను పూర్తి చేసుకోని వృత్తిలోకి వచ్చిన జూనియర్ న్యాయవాదులు, న్యాయవాద వృత్తిలో అనేకమైన ఒడిదొడుకులు, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. న్యాయవాద వృత్తిలో కొనసాగలేక పోతున్నారు. గత ప్రభుత్వం జూనియర్ న్యాయవాదులకు ప్రోత్సహించడం కోసం, వృత్తిలో కొనసాగడానికి లా నేస్తం పథకం ద్వారా రూ. 5,000 లు మూడు సంవత్సరాల వరకు ఇవ్వడం ద్వారా చాలా మంది జూనియర్ న్యాయవాదులు వృత్తిలో కొనసాగడం జరిగిందన్నారు. జూనియర్ న్యాయవాదులకు వృత్తిలో ఇబ్బందుల పై రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధ్యాయం చేసి స్టైఫండ్ రూ. 10, 000 ఇవ్వాలని కోరారు. న్యాయవాది మరణించిన కుటుంబ సభ్యులు కు బార్ కౌన్సిల్ వారు సంక్షేమ నిధి నుంచి 4,00,000 రూపాయలు మంజూరు చేస్తున్నారని, మ్యాచింగ్ గ్రాంట్ గా ప్రభుత్వం నుంచి రూ. 4,00,000 లు కుటుంబ సభ్యులకు మంజూరు చేసి ఆర్థిక ఇబ్బందులు తొలగించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో జూనియార్ న్యాయవాదుల కలుపుకొని పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.నాగరాజు,కమిటి సభ్యులు ఆర్.పురుషోత్తం పాల్గొన్నారు.



# స్టేట్ టాపర్ గా అనస్థీషియా పీజీ డాక్టర్ వి.వైష్ణవి

**అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గత నెలలో జరిగిన డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పీజీ పరీక్షలలో అనస్తీసియా విభాగానికి చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థిని డాక్టర్ వి వైష్ణవి స్టేట్ లో అత్యధిక మార్కులు సాధించడంతో యూనివర్సిటీ గోల్డ్ మెడల్ కు ఎంపికైనట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ స్నాతకోత్సవం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా బంగారు మెడల్ ను అందుకోబోతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్రంలోని ఎక్కువ గోల్డ్ మెడల్ లు , డిస్టింక్షన్లు లో పాస్ అయిన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు మన అనంత ప్రభుత్వ కళాశాల కు చెందిన వారు కావడం కళాశాలకు గర్వకారణం అని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ షారోన్ సోనియా, మత్తుమందు విభాగం ప్రొఫెసర్ ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు గారు అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మోర్టాలిటీ రివ్యూ మీటింగ్స్ ప్రతి వారం నిర్వహించడం ద్వారా , పీజీ వైద్య విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈరోజు ఎంత గొప్ప రిజల్ట్స్ రావడానికి ప్రధాన కారకులయ్యారని ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనస్థీషియా విభాగం పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు వైష్ణవి, ఎస్ రామానుజన్, ఎం మగేష్ కుమార్, ఇ శ్వేత, వి రోహిణి దేవి, కే లీల మౌనికాలను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల అనస్తీసియా విభాగం ప్రొఫెసర్ మరియు అడిషనల్ సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ సుధీర్, అనస్తేసియా వైద్యులు డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ షెలియ డైనీ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హంస అసోసియేషన్ వార్షిక సంబరాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏపీ హంస ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘంగా మొదటి ఏడాది పూర్తి చేసుకునంటున్న సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు జిల్లా మరియు తాలూకా లీడర్లు,సభ్యులు అందరూ కలిసి డిఎంహెచ్ఓ ఆఫీస్ నందు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మల్లెల పామన్న స్టేట్ జాయింట్ జనరల్ సెక్రెటరీ కోకిల చాముండేశ్వరి సమక్షంలో జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ అధ్యక్షతన కార్యదర్శి సంఘ వేణుగోపాల్ మరియు తాలూకా అధ్యక్షులు కుళ్లాయి బాబు కార్యదర్శి భక్తర్ వలి కేక్ కట్ చేసి సంబరాలు జరుకొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, తాలూకా అసోసియేట్ ప్రెసిడెంట్ పి. లక్ష్మి , శోభారాణి ఉపాధ్యక్షులు ఏ. రవీంద్ర , .అలివేలు మంగమ్మ అరుణ కుమారి ,తిప్పేరుద్రమ్మ, అంజనమ్మ , పి. ఈశ్వరయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి డి. మహేంద్ర బాబు, లోకేశ్వర్ రెడ్డి పబ్లిసిటీ సెక్రటరీ .ఆశలత సంయుక్త కార్యదర్శి పి. వి.రాఘవ రెడ్డి, గిరిధర్ రెడ్డి సి.వాని నాయుడు, సుదర్శన్ రెడ్డి, జమున, లత జిల్లా మహిళా కార్యదర్శి సి. పద్మజ , విశాలాక్షి సిటీ కోశాధికారి బి. ఎల్లప్ప, మరియు జిల్లా బీసీ మెంబర్లు , జి. నాగమణి పాల్గొన్నారు. ఈ సమావేశం నందు 8వ తారీకు జరగబోవు మహిళా దినోత్సవం గురించి చర్చించి జిల్లాలో మెడికల్ డిపార్ట్మెంట్ లో ఉన్న అన్ని కేడర్స్ సంబంధించిన మహిళలందరూ డిఎంహెచ్ఓ ఆఫీస్ మీటింగ్ హాల్ నందు 8వ తారీకున సాయంత్రం 3 గంటలకు హాజరయ్యి ఆరోజు జరగబోవు కార్యక్రమాలు ఇండోర్ గేమ్స్ నందు పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ముఖ్య అతిథులు మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని చేతుల మీదుగా బహుమతులు అందివ్వడం జరుగును ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లాలో ఉన్న వైద్య శాఖలో మహిళా మణులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ హంస రాష్ట్ర జిల్లా నాయకత్వం ఆహ్వానం పలుకుతున్నది.

## మాజీ సీఎం వైయస్ జగన్‌ను కలిసిన ఆలూరు సాంబ శివారెడ్డి



శింగనమల,మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ సీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మో హన్ రెడ్డిని అనంతపురం జిల్లా వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆలూరు సాంబ శివారెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతపురం జిల్లాలో తాజాగా నెలకొన్న రాజకీయాల పై వారు చర్చించినట్లు తెలుస్తోంది.

## డి ఎం ఎల్ టి లో స్టేట్ 2,3,4 ర్యాంకులు సాధించిన సీడ్స్ కళాశాల విద్యార్థులు

### సీడ్స్ కళాశాలకు ఇది గర్వకారణం అని తెలిపిన కరస్పాండెంట్ రంగనాయకులు





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జనవరి నెలలో జరిగిన డి ఎం ఎల్ టి పరీక్షలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 2,3,4 వ ర్యాంకులను మా సీడ్స్ కళాశాల విద్యార్థులు హాజీ మస్తాన్ వలి, జోగి వీణ, షేక్ ఆసిఫ్ లు కైవసం చేసుకున్నారని, డిస్టింక్షన్ లో నజీమా, సునీత, వంశీ లు పాస్ అవ్వడం మా కళాశాలకు గర్వకారణం అని కరస్పాండెంట్ రంగనాయకులు తెలిపారు. గత సంవత్సరం స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించామని ఈ సంవత్సరం వరుసగా రెండు మూడు నాలుగు అలాగే మొత్తం 15 మంది మాత్రమే స్టేట్ లో డిస్టెంషన్లో పాస్ అవ్వగా 6 మంది విద్యార్థులు ఇదే కళాశాలకు చెందడం చాలా గర్వంగా ఉందని, రాయలసీమలోనే మొట్టమొదటి డిఎంఎల్టి కళాశాలగా, కొన్ని వందలమంది విద్యార్థులకు గవర్నమెంట్ ఉద్యోగాలలో ల్యాబ్ టెక్నీషియన్ గా స్థిరపడడం జరిగిందని, అదే ఉత్సాహంతో ఇప్పుడున్న విద్యార్థిని విద్యార్థులు సీనియర్లను స్ఫూర్తిగా తీసుకొని మరింత మంచి రిజల్ట్స్ ను మా కళాశాలకు తీసుకురావడం మా కళాశాలకు గర్వకారణమని, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కూడా మేము కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.

## డిఎంఎల్‌టిలో స్టేట్ ఫస్ట్ రాంక్ సాధించిన మెడికల్ కళాశాల విద్యార్థిని డి.కావ్య

### అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు



అనంతపురం క్రైం,, మేజర్ న్యూస్ : డిప్లమో ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ పరీక్షలో ఆంధ్ర ప్రదేశ్ లోనే ఫస్ట్ ర్యాంక్ మన అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన డిఎం ఎల్ టి విద్యార్థిని డి కావ్య సాధించడం మా మెడికల్ కళాశాలకు గర్వకారణం అని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. జనవరిలో జరిగిన పరీక్షలలో 480 మార్కులకు గాను 416 మార్కులు 87.77% శాతం ఉత్తీర్ణతతో పాస్ కావడం ఒక రికార్డు అని తెలిపారు. మెడికల్ కళాశాలలోని మైక్రోబయాలజీ, పెథాలజీ, బయో కెమిస్ట్రీ విభాగాల సిబ్బంది బాగా తర్ఫీదు ఇవ్వడం ద్వారా డిప్లమో ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే పర్వీన్ భాను అనే అమ్మాయి డిస్టింక్షన్ మార్కులతో పాస్ కావడం అభినందనీయమని, అందరు విద్యార్థులు పాస్ అయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన నిరుపేద విద్యార్థిని కావ్య స్టేట్ టాపర్ కావడంతో మెడికల్ కళాశాల డాక్టర్లు కావ్య కు అభినందనలు తెలిపారు. కావ్యను స్ఫూర్తిగా తీసుకొని ఇతర పారామెడికల్ విద్యార్థులు ఈ సంవత్సరం జరగబోయే పరీక్షలలో ఇంకా మంచి ఉత్తీర్ణత సాధించాలని పారామెడికల్ విద్యార్థుల ను ఉద్దేశించి ప్రిన్సిపాల్ తెలిపారు.

## జేఎన్టీయూఏ వీసీ ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య యస్. కృష్ణయ్యకు ఘన సన్మానం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అబ్దుల్ కలాం పరిపాలన భవనంలోని ఆర్యభట్టా ఆడిటోరియంలో యూనివర్సిటీలో అవుట్సోర్సింగ్ ఉంద్యోగులతో యూనివర్సిటీ నిర్వహించరు అవుట్సోర్సింగ్ (ఆప్కోస్) ఉద్యోగులు అందరిని సెక్షన్ వారిగా, క్యాడర్ వారిగా పని చేస్తున్న ప్రతి హాజరయ్యారు. అందరిని ఆప్యాయంగా పలకరించారు. ఉపకులపతి ప్రొఫెసర్ హెచ్. సుదర్శన రావు అసోసియేషన్ సభ్యులు ఆత్మీయ కలయిక జరిగినది. కార్యక్రమనికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యస్. కృష్ణయ్య కూడా హాజరుఅయ్యారు. వారి సమక్షంలో జేఎన్టీయూఏ ఏపీ సి ఓ ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఉద్యోగుల చేతుల మీదుగా వైస్-ఛాన్సలర్ ని రిజిస్ట్రార్ ని ఘనంగా సన్మానించారు. యూనివర్సిటీలో పని చేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రాముఖ్యతను, ప్రాధాన్యత వివరిస్తూ ప్రస్తుతం ఉన్న పలు సమస్యలు విసి కి రెప్రజంటేషన్ చేశారు. అనంతరం వైస్-ఛాన్సలర్ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధిలో ఆప్కోస్ ఉద్యోగుల పాత్ర చాల కీలకం అని అన్నారు, ఉద్యోగులు అందరూ ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకుని స్నేహ పూర్వక వాతావరణతో పనిచేయాలి అనిఅన్నారు. కొన్ని ఉదాహరణలు ఉద్యోగులు చెప్పారు, కచ్చితంగా ఉద్యోగులకు మంచి చేసేలా చూస్తాము అన్నారు. నేను చాలా మంది ఉద్యోగులు మొదటి కన్నా ప్రస్తుతం బాగా పని చేస్తున్నారు, కానీ ఇంకా బాగా పని చేయాలి అని అన్నారు, అందరి క్రమశిక్షణ గా ఉండాలి, ఇక్కడ ఉద్యోగమే కాకుండా మరిన్ని అవకాశాలు దక్కించుకుంటూ భవిష్యత్తు లో ముందుకు సాగాలి అన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. ఇంత మంది ఉద్యోగులు ఈవిధంగా ఒకచోట కలవడం చాలా శుభ పారిణామం, ఉద్యోగులు ఇంకా బాగా పనిచేయాలి, మంచిగా పని చేస్తున్నవారికి బావిషత్తు కూడా బాగుంటుంది, ఉద్యోగం తో పాటుగా ఇంకొక్క పని కూడా చేతు జీవితం లో మంచి స్థానం లోకి వెళతారు అని తెలియచేశారు. ఉద్యోగుల అసోసియేషన్ ప్రాముఖ్యతను తెలియచేశారు. ఉద్యోగుల సమస్యలు అసోసియేషన్ ద్వారా మాకు వద్దకు వస్తే వాటిని పరిస్కరిస్తాము అన్నారు. అనంతరం ఉప-కులపతి ప్రొఫెసర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన రావు కి అసోసియేషన్ సభ్యులు ఉద్యోగులు అందరూ కలసి శాలువా కప్పి పుష్పగుచం ఇచ్చి జ్ఞాపిక ఇచ్చి సన్మానించారు, అనంతరం ఉద్యోగులతో కలసి గ్రూప్ ఫోటోలు తీసుకొన్నారు. ఆత్మీయ కలయిక ఉద్యోగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓబుగారి శిరిష్ రెడ్డి, సెక్రెటరీ డి. వెంకట రాముడు, ట్రెజరర్ డి. రహమతుల్లా, వైస్-ప్రెసిడెంట్ యం. క్రిస్టియ్యా, జాయింట్-సెక్రెటరీ ఏ. సాయినాథ్, కన్వీణర్ జి. దివాకర్, మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ యం. వెంకట రాముడు, మదూసుధన రెడ్డి, పవన్ కుమార్, రవి శంకర్, శశికళ, లక్ష్మీ దేవి, సంజీవ రెడ్డి, రేష్మ భాను, నగభాస్కర రావు, ప్రభాకర్ నాయక్, కృష్ణ ప్రసాద్, మహమ్మద్ రఫీ, బాలక్రిష్ణ, హరికృష్ణ మరియు ఉద్యోగస్తులు జగన్మోహన్ రెడ్డి, నల్లప్ప, మహేష్, హసీన్ ఖాన్, రమేష్ బాబు, వీరేశ్ కుమార్ రెడ్డి, రాఘవేంద్ర, రవిశంకర్ రెడ్డి, జక్క కళ్యాణ్, అనిత, మమత, ప్రతాప్, పద్మావతి, కోటి రాగునాథ్, సరస్వతి తో పాటుగా రెండు వందల మంది ఉంద్యోగులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల కోసం కదిలి వచ్చిన నగర ప్రజలు

### అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో వేలాది మంది ధర్నా



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలో సొంత ఇల్లులేని, ఇళ్లస్థలాలు లేని వేలాది మంది నిరుపేదలు గురువారం అనంతపురం అర్బన్ తహాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ధర్నాకు తరలివచ్చారు. ఈ ధర్నాకు నగర సమితి కార్యదర్శి ఎన్. శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్, సహాయ కార్యదర్శి సి .మల్లికార్జున హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, ,పట్టణాల్లో నగరాల్లో రెండు సెంట్లు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు పేరు మీదుగా పట్టాల కాగితాలు ఇచ్చారన్నారు. గత టిడిపి ప్రభుత్వం ఇప్పటి అధికార ప్రభుత్వం 80,90 శాతం టిడ్కో ఇల్లు పూర్తి చేసినప్పటికీ అప్పజెప్పడంలో జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారన్నారు. ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో నగరాల్లో రెండు సెంట్లు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారు హామీ ఇచ్చారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఇసుక ఇటుక ఇనుము కంకర సిమెంటు ధరలు పెరిగినందువల్ల అదనంగా లక్ష రూపాయలు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రతిపాదన చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్ డి ఏ ప్రభుత్వం క్యాబినెట్లో జనవరి 17 ఆమోదం తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కుటుంబాలకు మెట్ట భూమి అయితే 5 ఎకరాలు, మాఘని అయితే రెండున్నర ఎకరాలు తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి భూములు కేటాయిస్తామని ప్రకటించడానికి సిపిఐ స్వాగతిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శులు బి. రమణయ్య, కె .అల్లిపీరా, నగర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి గంగా కోచింగ్ సెంటర్‌కు అనుమతులు ఇవ్వద్దు

### జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద ఎస్సీ, ఎస్టీ సంఘాల నిరసన



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎస్సీ విద్యార్థులకు ఉచిత డిఎస్సీ శిక్షణ కోసం ప్రభుత్వం ఎంపిక చేసే కోచింగ్ సెంటర్లలో... నగరంలోని సాయి గంగా కోచింగ్ సెంటర్ కు అనుమతులు ఇవ్వద్దని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు నిరసన తెలిపి ఇన్చార్జి డిడి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ నగరంలోని గంగా కోచింగ్ సెంటర్ గత కొన్ని రోజులుగా పేర్లు మార్చుకుంటూ నకిలీ సెంటర్ గా ఏర్పాటు చేసుకొని ఎలాంటి అనుభవం లేకుండా కేవలం ధనర్జినే దేయంగా కోచింగ్ సెంటర్ నడుపుకుంటూ జగదీష్ ,రామకృష్ణ అనేవారు గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ లు పట్ల అనుచిత వాక్యాలు చేస్తూ ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులకు ఘోరమైన అవమానాలకు గురి చేస్తున్నారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎస్సీ విద్యార్థులకు డీఎస్సీ కోచింగ్ ఇవ్వడానికి సాయి గంగా కోచింగ్ సెంటర్ ను ఎంపిక చేయడానికి ప్రయత్నిస్తున్నారని, దీన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

సాయి గంగా కోచింగ్ సెంటర్ లో ఫ్యాకల్టీని మౌలిక సదుపాయాలు లేవని డిడికు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెపి నారాయణస్వామి, దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు బి కే ఎస్ ఆనంద్ , ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత కుమార్,ఎస్సీ ,ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ నాయకులు ఓబుల రాజు ,ఎస్సీ ఎస్టీ ఐక్యవేదక జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు రామాంజనేయులు ,ఎస్సీ ఎస్టీ జిల్లా కార్యదర్శి గజ్జల వన్నూరు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా - ట్రాక్టరు పట్టివేత

పరిగి మేజర్ న్యూస్: మండలంలో కొడిగెనహళ్ళి పంచాయితీ పెద్దిరెడ్డిపల్లి బ్రిడ్జి దగ్గర ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్లను గురువారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. ఎస్ఐ రంగడు యాదవ్ మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, వారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని పేర్కొన్నారు.

## ఏపీ గురుకులం 5వ తరగతి అడ్మిషన్ 2025-26



పరిగి మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా పరిగి మండలం కొడిగెన హళ్ళి ఏపీ గురుకుల ప్రతిభ పాఠశాల (బాలురు) చేరడానికి ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని గురువారం గురుకుల ప్రతిభ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్వీ మురళీధర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. 2025 -26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి శ్రీ సత్యసాయి జిల్లాలో గల కొడిగెనహళ్లి గురుకుల ప్రతిభా పాఠశాల (బాలురు-80 సీట్లు)కు ఉమ్మడి రాయలసీమ జిల్లాలతో పాటుగా నెల్లూరు జిల్లాల్లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు అని తెలిపారు. 25.04.2025 న జరిగే ఏపీ ఆర్ ఎస్ క్యాట్ -2025 అర్హత పరీక్ష ద్వారా అడ్మిషన్స్ పొందగలరు అని తెలిపారు. పూర్తి వివరాలకు 8712625065 నంబర్ లో సంప్రదించగలరు.

## ప్రభుత్వ, వంకపోరం భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు : ఆర్ఐ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మండలంలో ప్రభుత్వ, వంకపోరం భూముల్లో గుడిసెలు వేసిన, ఆక్రమించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ ఆర్ఐ సందీప్ తెలిపారు. కురుగుంట ప్రాంతంలో సర్వే నెం. 83/4,11,12లోని ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసిన స్థలాన్ని ఆర్ ఐ సందీప్, స్థానిక విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ సందీప్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రభుత్వ, వంకపోరం భూముల ఆక్రమించడం, గుడిసెల వేయడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. పేద ప్రజలు కూడా గుడిసెలు వేస్తామని చెప్పే వారి మాటలు నమ్మి వంకపోరం భూముల్లో గుడిసెలు వేసుకొని ఆర్థికంగా నష్టపోవద్దని, వంకపోరం భూముల్లో వేసిన గుడిసెలు కచ్చితంగా తొలగించాల్సి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుగుంట వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యపై మంత్రిని కలిసిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి నియోజకవర్గ పరిధిలోని శింగనమల మరవకొమ్మ రోడ్డును జాతీయ రహదారితో కలిపే విషయమై మంత్రి తో చర్చించారు. మరువకొమ్మ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గతంలో వరదలు ఎక్కువగా వచ్చి, చెరువు నీరు ఉధృతంగా ప్రవహించి, మరవకొమ్మ రోడ్డు మీద రాకపోకలు నెలల తరబడి నిలిచిపోయాయని తెలిపారు. అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారని మంత్రి కి వివరించారు. ఈ నేపథ్యంలో మరవకొమ్మ రోడ్డు మీద ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి జనార్దన్ రెడ్డి గారు సమస్యలు పై సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.

### కమ్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

## ఘనంగా సరస్వతి పూజ



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కమ్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం రోజున విద్యార్థినిలు ఘనంగా సరస్వతి పూజను నిర్వహించారు. మొదటి పూజ గా విఘ్నేశ్వరుని స్మరించిన అనంతరం సరస్వతి దేవి చిత్రపటానికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి సరస్వతి దేవి అమ్మవారికి విశేష పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు మాట్లాడుతూ 11 వ తేదీ 2025 న జరగబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మాకు విజయాన్ని చేకూర్చేలా విద్యార్థినీలను చల్లగా కాపాడాలని అమ్మవారిని మ్రొక్కుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు మాట్లాడుతూ చిన్ననాటి నుండి అక్కా , చెల్లెలు అనే , సోదరి భావంతో పాఠశాల నందు ఒకరికి ఒకరు కలిసి మెలిసి చదువుకునే వాళ్ల మని 2025 సంవత్సరం మార్చి నెలకు 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలతో విద్యా సంవత్సరం పూర్తి అవుతున్నందున పాఠశాల నందు ఆఖరి సారిగా ఒకరికి ఒకరు కలుసుకోవడం ఇదే చివరిసారి వారు బాధను వ్యక్తం చేశారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువు తల్లి సరస్వతి విద్యా మందిరంలో చదువును అభ్యసించడం కోసం ఒకరికి ఒకరు అక్క, చెల్లెలు అనే సోదర సోదరి భావంతో ఒకరికి ఒకరు కలిసి మెలిసి చదువుకోవడం చాలా సంతోషంగా ఉన్నా... ఇదే పాఠశాల నందు 10 వ తరగతి విద్యా సంవత్సరం పూర్తి అవుతుండడంతో మరి ఇదే పాఠశాల నందు ఎప్పుడు కలుస్తామో ఎప్పుడు లేదోనని, ఉన్నత చదువుల కోసం మరికొందరు , ఉద్యోగరీత్య కొందరు,జీవితగమనంలో స్థిరపడాలని కొందరు 2025 మార్చి నెల 10 వ తరగతి విద్య సంవత్సరం ఆఖరి కావడంలో మనం చదువుకున్న పాఠశాలలో సోదరి, భావంతో కలుసుకోవడం ఇదే చివరిసారి అని విద్యార్థినిలు బాధను వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాల నందు చిన్ననాటి నుండి కలిసి మెలిసి చదువుకున్న రోజుల ను గుర్తు చేసుకున్నారు. అలాగే చిన్ననాటి నుండి మాకు తల్లిదండ్రుల్లాగా క్రమశిక్షణతో పాటు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## 3దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపేలా అడుగులు వేశారు

**ఎమ్మెల్యే దగ్గుపాటికి రాజీవ్ కాలనీ నాయకుల కృతజ్ఞతలు**

**అసెంబ్లీలో డంపింగ్ యార్డ్ సమస్య పై ప్రస్తావించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**విజయవాడలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను కలిసిన రాజీవ్ కాలనీ నాయకులు**

**గతంలో ఏ నాయకుడు ఇంత చొరవ తీసుకోలేదని ప్రశంసలు**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : గత 3దశాబ్దాలుగా డంపింగ్ యార్డ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సమయంలో.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శాశ్వత పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేశారని రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు అన్నారు. నేడు అసెంబ్లీలో డంపింగ్ యార్డ్ సమస్యను ప్రస్తావించడంతోపాటు యార్డును మరొక చోటికి తరలించేందుకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 2 లోపల డంపింగ్ యార్డ్ ని క్లియర్ చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. మరోవైపు యార్డును అక్కడి నుంచి నగరానికి దూరంగా తరలించేందుకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. దీనిపై రాజీవ్ కాలనీకి చెందిన టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విజయవాడలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి నాయకులతో కలిసి రాజీవ్ కాలనీ పంచాయతీ టిడిపి నాయకులు కనుమ చౌదయ్య, రాయల్ కేశవ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్నేళ్లుగా ఈ సమస్యతో వేలాదిమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అయితే ఎవరు దీనికి పరిష్కారం చూపలేదన్నారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ డంపింగ్ తరలిస్తామని హామీ ఇచ్చారని.. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు అసెంబ్లీలో కూడా ఈ సమస్యను ప్రస్తావించడంతో పాటు శాశ్వత పరిష్కారానికి అడుగులు పడ్డాయన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఇచ్చిన మాట నెరవేర్చే నాయకుడని ఈ సందర్భంగా టిడిపి నాయకులు అన్నారు. డంపింగ్ యార్డ్ ను తరలించే ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్యేకు వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేఎం జకీవుల్లా, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిడిపి నాయకులు అమర్నాథ్ చౌదరి, ధరూర్ ఓబుల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తిప్పన్నా అనే వ్యక్తి మృతి చెందాడు. బుధవారం ఉదయం నగరంలోని బళ్లారి బైపాస్ రోడ్డులో ఉన్న భవంతి పైనుంచి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడిన అతనిని నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .

## వ్యక్తిపై షేవింగ్ బ్లేడుతో దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారు లోని చిన్మయ నగర్లో కదిరప్ప అనే వ్యక్తిపై సోము అనే వ్యక్తి షేవింగ్ బ్లేడుతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. కదిరప్ప సోము అనే వ్యక్తికి 10000 రూపాయలను అందించాడు. తాను అందించిన మొత్తాన్ని తిరిగి అందించమని అడిగినందుకు ఒక్కసారిగా అతను షేవింగ్ బ్లేడు తో దాడి చేసినట్లు బాధితుడు తెలిపాడు. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆడపిల్లల చదువు సమాజానికి వెలుగు

**- రూరల్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**



తాడిపత్రి మేజర్ న్యూస్ : ఆడపిల్లల చదువు సమాజానికి వెలుగు లాంటిదని తాడిపత్రి రూరల్ పోలీసులు అన్నారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు పురస్కరించుకొని గురువారం రూరల్ పరిధిలోని కడప రోడ్ లో ఉన్న చర్చి హై స్కూల్ విద్యార్థులకు సీఐ శివ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల రక్షణ పై ఎస్సై కాటమయ్య విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదివి మీ భవిష్యత్తుకు మీరే బంగారు బాట వేసుకోవాలి అని సూచించారు. అనంతరంరూరల్ పోలీస్ స్టేషన్ నందు మహిళా హెల్ప్ డెస్క్, పోలీస్ స్టేషన్ పనితీరు, వి.హెచ్.ఎఫ్ సెట్, స్టేషన్ రికార్డులు, మరియు లాకప్ వివరాలు, మహిళా భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.

## వధూవరులను ఆశీర్వదించిన

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్**



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో గురువారం అంతరంగ గ్రామానికి చెందిన పరమేష్ కుమారుడి పెండ్లికి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించాడు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, కూడేరు మండల అధ్యక్షుడు ఎం నాగరాజు , సి ఓబులేసు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు వెంకటేష్ నాయక్ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు , మల్లోబుల సీనియర్ నాయకులు రామాంజనేయులు సీనియర్ నాయకులు చోళ సముద్రం గోవిందరాజులు మరుట్ల ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు





# వేడుకగా గ్రంధి దివాకర్ కుమార్తె వివాహం...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్ కుమార్తె రమ్య సాయి వివాహం గురువారం శిల్పారామం వరుడు జంగం రెడ్డి అజయ్ కుమార్ తో వేడుకగా జరిగింది. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్ తో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు, బలిజ సోదరులు బంధుమిత్రులు శ్రేయోభి లాషులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

